
## గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలి



16లో.. మంత్రి సీతక్క




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 10, ఫిబ్రవరి 2025 16 పేజీలు




# ఆశల పల్లకిలో రేషన్ కార్డుల లబ్ధిదారులు

2 లో..

- దశాబ్ద కాలంగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న లబ్ధిదారులు
- ఇప్పటికే నాలుగు సార్లు రేషన్ కార్డుల జారికి దరఖాస్తులు
- శనివారం నుండి మీ సేవలో చేర్పులు మార్పులకు ఎడిట్ అవకాశం అని ప్రభుత్వం ప్రకటన
- తాజాగా ప్రజాపాలన దరఖాస్తుదారులకే రేషన్ కార్డులు అని మరో ప్రకటన

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతన రేషన్ కార్డుల కోసం రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల మంది దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. పాత కార్డులో చేర్పులు మార్పులు, కొత్తగా పెళ్లయిన వారికి , వారికి పుట్టిన పిల్లలకు కొత్త రేషన్ కార్డులు, ఇలా చాలా రకాలుగా రేషన్ కార్డుల కోసం లక్షలాది మంది వేలమంది దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు, తెలంగాణ ఆవిర్భావం తర్వాత కేసీఆర్ ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఆరోపిస్తుంటే మేము ఐదు లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది.. గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీతో అనేకమంది గంపడంత ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినటువంటి సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పటికే నాలుగు సార్లు ప్రజా పాలన, గ్రామ సభలు, సమగ్ర కుటుంబ సర్వే ఇలా నాలుగు మార్లు రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరించింది.

16 లో..



2 లో..

# రైతన్నల సాగునీటి కష్టాలు.



- దిగువకు పారని కాలువ...
- పెట్టిన పైరు పంట పండదు...
- లక్షల్లో పెట్టిన పెట్టుబడి...
- నిండా అప్పుల్లో మునిగిన అన్నదాతలు ...
- అధికాకారుల అలసత్వమే..
- అన్నదాతకు శాపమా...?
- ప్రతియేటా తప్పని సాగు నీటి తిప్పలు..

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం),ప్రభాత వార్త:** పాలెం వాగు ప్రాజెక్ట్ మీద ఆధారపడి సాగు చేస్తున్న అన్నదాతలను సాగు నీటి కష్టాలు ఎప్పటికి వెంటాడు తూనే ఉన్నాయి. పాలెం వాగు ప్రాజెక్ట్ నిర్మాణం పనులు చెపట్టి ఏళ్ళు గడుస్తున్న ప్రధాన కాలువ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్రాజెక్ట్ నీళ్ళు వస్తాయనే నమ్మకం తో వ్యవసాయం చేస్తున్న రైతులు దగా పడుతున్న తీరు పైన వార్త కథనం..

2 లో..



# సన్నరకం ధాన్యం బోనస్ ఎక్కడ!



- రైతులకు ఇచ్చిన మాట తప్పిన ప్రభుత్వం
- వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్న రైతన్నలు

**మహబూబాబాద్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు ఈ యెడాది వర్షాకాలపు సన్న ధాన్యం పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పి రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని తమ తమ గ్రామాల్లోని ఐకెపి సెంటర్లు, వివిధ సంఘాల ద్వారా కొనుగోలు చేశారు. రైతులు తాము పండించిన పంటకు కనీస మద్ధతు ధరతో పాటు బోనస్ కూడా వస్తుందని ఆశతో సెంటర్లలో తమ ధాన్యాన్ని విక్రయించారు. పంటకు సంబందించిన నగదు వారి వారి ఖాతాల్లో పడగా సగానికి పైగా రైతులకు బోనస్ మాత్రం పడలేదు.

- పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్
- చూసి తరించిన భక్త జనం..
- శివ నామ స్మరణతో మార్మోగిన దేవాలయ ప్రాగణం..



# వైభవంగా మహా కుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం..

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వరముక్తేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం ఈరోజు ఘనంగా జరుగుతున్నది. 42 సంవత్సరముల తర్వాత మహా కుంభాభిషేక మహాక్రతువుకు వేదికయింది. గంగా యమునా సరస్వతి సంఘమైన ప్రయాగరాజ్ లో మహాకుంభమేళ జరుగుతున్న తరుణంలోనే కాళేశ్వరలో త్రివేణి సంగమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవిష్కృతమైంది.ఆదివారం ఉదయం 10:42 సుముహూర్తాన..

# ఆశల పల్లకిలో రేషన్ కార్డుల లబ్ధిదారులు

మొదటిపేజీ తరువాయి

దరఖాస్తుదారులు కూడా కొత్త రేషన్ కార్డులు వస్తాయని ఆశతో అనేక వ్యయప్రయాసలకు ఓర్చి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు, అధికారులు కూడా గత సంవత్సర కాలంగా అదిగో ఇదిగో ఇస్తామని మభ్యపెడుతూ లబ్ధిదారులను అయోమయంలో పడేస్తున్నారు.

**శనివారం నుండి మీ సేవలో ఎడిట్ ఆప్షన్ ఇచ్చామని ప్రభుత్వ ప్రకటన..**

శనివారం నుండి కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవలో ఎడిట్ ఆప్షన్ ఇచ్చామని వారికి ఆదేశాలు జారీ చేశామని ప్రభుత్వం అధికారికంగా ప్రకటన జారీ చేసింది. ప్రభుత్వం ప్రకటన వెలబడగానే వేలాది మంది లబ్ధిదారులు శనివారం అర్ధరాత్రి వరకు మీ సేవలు చుట్టూ తిరిగారు. అయితే శనివారం రాత్రి ఒక గంట వరకు మాత్రమే అమలు లో ఉందని రాత్రి పది గంటల నుండి మళ్ళీ ప్రభుత్వం టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉన్నందున తిరిగి ఆదేశాలను వెనక్కి తీసుకుంది. దీనియితే ఎలక్షన్ కమిషన్ స్పందిస్తూ రేషన్ కార్డుల జారీలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ప్రకటన జారీ చేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో లబ్ధిదారులకు మళ్ళీ ఆశలు చిగురించాయి.. కానీ ప్రభుత్వం మరోసారి రేషన్ కార్డు లబ్ధిదారుల ఆశలపై నీళ్ళు చల్లింది..

**తాజాగా ప్రజాపాలన దరఖాస్తుదారులకే కొత్త రేషన్ కార్డులు...**

ఆదివారం ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులపై మరో ప్రకటన జారీ చేసినట్లు అధికారులు చెప్తున్నారు.. మీ సేవలో కొత్త రేషన్ కార్డుల కోసం ఎవరు దరఖాస్తులు చేయవద్దని.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు పరిశీలించి కొత్త కార్డులు ఇస్తామని మరో ప్రకటన జారీ చేసింది.

**వరంగల్ జిల్లా పరిధిలో 9085 మంది ఎదురుచూపు...**

ప్రజాపాలన దరఖాస్తుల ప్రకారం కొత్తగా రేషన్ కార్డులకు దరఖాస్తు చేసిన వారు వరంగల్ జిల్లాలో 9085మంది ఉండగా గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలో 13 వేలకు పైగా రేషన్ కార్డులు కోసం ఎదురుచూస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు

# రైతన్నల సాగునీటి కష్టాలు..

మొదటిపేజీ తరువాయి



**కాలువ పూడికలు తీసేది ఎప్పుడు..?**



పది వేల నూట ముప్పై ఎకరాలకు సాగు నీళ్ళు అందించాలనే ఉద్దేశం తో పాలెం వాగు ప్రాజెక్ట్ నిర్మాణం చేశారు. పాలకుల నిర్లక్ష్యపు విధానాలతో ఆ లక్ష్యం నీరు గారుతోంది. 240 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన మధ్య తరహా జలాశయం నేటికీ పూర్తి స్థాయిలో వినియోగం లోకి తేవడం లో పాలకులు వైఫల్యం కనిపిస్తోంది. వర్షాకాలం లో కురిసిన భారీ వర్షాలకు ప్రధాన కాలువకు అక్కడక్కడా గండ్లు పడ్డాయి. ఆ గండ్లను పూడ్చే తీరిక ప్రభుత్వానికి ఉండడం లేదని




రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు నుండి ఐదు మీటర్ల వరకు కాలువలో పూడిక ఏర్పడింది . గుర్రపు డెక్క వంటి పిచ్చి మొక్కలు కాలువలో పెద్ద ఎత్తున మొలవడం తో నీటి ప్రవాహం దిగువ భాగానికి ఉండక పోవడం తో వేసిన పంటలు ఎండి పోతున్నాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ..?**

పదివేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీళ్ళు అందించే ఈ ప్రాజెక్ట్ కు అధికారుల కొరత ఉండడం విశేషం. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం రైతన్నలకు శాపంగా మారింది. ప్రధాన కాలువకు ఎక్కడ గండ్లు పడుతున్నాయో, ఎక్కడ పూడిక వచ్చిందో తెల్వని దుస్థితి ఏర్పడింది.

**ఎండుతున్న పంటలు..**

కాలువ పూడిక లు అధికంగా ఉండడంతో దిగువ భాగాన ఉన్న వేలాది ఎకరాలకు నీళ్ళు అందక వరి,మిర్చి, మొక్కజొన్న వంటి పంటలు ఎండి పోతున్నాయి. దీనితో అన్నదాత లు గుండెలు బాదుకుంటున్నారు..

**కాలువలో పూడిక తీస్తున్న రైతులు..**

లక్షల రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేశామని రైతులు తెలుపుతున్నారు. వేసిన పంటలు కళ్ళముందే ఎండి పోతూ ఉండడం తో అన్నదాతలు కన్నీటి పర్యంతం అవుతున్నారు. పాలెం వాగు ప్రాజెక్ట్ నీళ్లన్ని నమ్ముకొని వ్యవసాయం చేస్తూ ఉంటే సాగు నీళ్ళు అందడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. ఎండి పోతున్న పంటలను కాపాడు కోవడానికి బర్లగూడెం గ్రామపంచాయతీ రైతులు గడ్డ పారలు, గుణపాలు పట్టుకొని కాలువ పూడిక తీసుకుంటున్నారు...

**ప్రభుత్వం ప్రాజెక్ట్ పైన శ్రద్ధ పెట్టి కాలువ బాగు చేయాలి : నాగుల ప్రవీణ్ రైతు యోగితానగర్**



ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికి బాగుపడదు. పాలెం వాగు ప్రాజెక్ట్ పైన ఆధారపడి వ్యవసాయం చేస్తే నీళ్ళు రాక పంటలు ఎండిపోతున్నాయి. ప్రభుత్వం ప్రాజెక్ట్ పైన శ్రద్ధ పెట్టి కాలువ బాగు చేయాలి...

**రాజకీయ నాయకులు మాకు సాగు నీళ్ళు అందివ్వడం లో వెనకడుగు వేస్తున్నారు : పర్శిక సురేష్ రైతు..**



ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులు మాకు సాగు నీళ్ళు అందివ్వడం లో వెనకడుగు వేస్తున్నారు. లక్షల రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టినం. తీర పంట చేతికి వచ్చే సమయానికి కాలువలో నీళ్ళు రావడం లేదు. అధికారులు పట్టించు కోకపోవడం తో మేమే కాలువలో దిగి పూడిక తీసుకుంటున్నాము.

**రైతులు ఆందోళన చెందొద్దు. తక్షణమే పూడిక తీయిస్తాం. పాలెం ప్రాజెక్టు డి.ఈ సత్యమూర్తి**



పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువ పూడికతో రైతులు పంటకు నీళ్ళు అందక ఆందోళన చెందుతున్న నేపథ్యంలో వార్త పత్రికను సంప్రదించారు.ప్రస్తుత డిఈ సత్యమూర్తిని వార్త జిల్లా క్రైమ్ ప్రతినిధి చరవాణిలో వివరణ కోరగా..పాలెం ప్రాజెక్టు పూడిక వున్నది వాస్తవమే. రైతులు ఆందోళన చెందొద్దు. తక్షణమే పూడిక తీయిస్తాం. రైతులు వేసుకున్న ప్రతి పంటకు నీరు అందిస్తాం.

# పిల్లల్ని ప్రకృతిలో పరవశించనిద్దాం

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

హార్వెస్ట్ ప్రైమరీ పాఠశాలలో 23వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్ , క్రెస్ట్ ఎడ్యుకేషనల్ చైర్మన్ డాక్టర్ వై. నాగమణి, హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి మారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి ప్రైమరి హెచ్.ఎం. కె. మానస విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ జంగాల సునీల్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో పోటీతత్వం బాగా పెరిగిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావిధానంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, విద్యార్థినీ, విద్యార్థులు అంతర్జాల వినియోగంపై అవగా హనను కలిగి ఉండాలని సూచించారు . ప్రతిభ్లో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. "హార్వెస్ట్" విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ మాట్లాడుతూ బాల్యం ఎంతో విలువైనదని, ఎటువంటి భేషజాలు లేనటువంటి బాల్యానికి, రేపటి తరానికి కావల సిన అమూల్యమైన విజ్ఞానాన్ని, ఒత్తిడిలేని విద్య ను అందిస్తూ, బాల్యానికి భరోసాను అందించమే హార్వెస్ట్ విద్యాసంస్థల అభిమతమని అన్నారు. శ్రమకి, పరిశోధనకి, సృజనాత్మకతకు ప్రాధాన్య తను ఇవ్వాలని అన్నారు. సూత్రాలను వల్లెవేయడం కాక, అన్వయించటాన్ని నేర్పాలని ఉపాధ్యా యులను కోరారు.అనంతరం ప్రిన్సిపాల్ పార్వతీ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో చదువుతోపాటు శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించి విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించడంలో ఎప్పుడూ ముందుంటున్నాయని మన్నారు. ఈ కార్యక్రమంలోక్రెస్ట్ ఎడ్యుకేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. నాగమణి ప్రైమరీ హెడ్ మిస్ట్రెస్ కె. మానస, విద్యార్థుల తల్లిదండ్రులు, హార్వెస్ట్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# సన్నరకం ధాన్యం బోనస్ ఎక్కడ!

మొదటిపేజీ తరువాయి

ఇదేంటని సెంటర్ నిర్వాహకులను రైతులు ప్రశ్నించగా తమకు సంబంధం లేదని బోనస్ డబ్బులు ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తుందని చెప్పి వారు చేతులు దులుపుకున్నారు. దీంతో రైతులు గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ప్రభుత్వాన్ని నమ్మి తాము సెంటర్లలో ధాన్యాన్ని విక్రయించామని, అదే మార్కెట్లో విక్రయిస్తే తమకు ధర వచ్చేదని ప్రభుత్వ మాటలు నమ్మి మోసపోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ప్రతి రోజు బోనస్ ఎప్పుడు పడుతుందోనని బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని వాపోతున్నారు.

–మహబూబాబాద్ జిల్లాలో మొత్తం 30870మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిందని అందులో 14398మంది రైతుల 65,8159.6 క్వింటాళ్ల ధాన్యానికి రూ.32,90,79800/- రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని ఇంకా 16,472 మంది రైతుల 77,4895.6క్వింటాళ్ల ధాన్యానికి రూ.38,74,47,800/- పడాల్సి ఉంది. పడాల్సిన బోనస్ డబ్బులపై రైతులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సన్నరకం ధాన్యానికి ఇస్తామన్న క్వింటాల్‌కు రూ. 500/-బోనస్ డబ్బులను ఖాతాల్లో జమ చేయాలని రైతులు కోరుతున్నారు.

**జిల్లా సివిల్ సప్లై అధికారి వివరణ:**

రైతులకు బోనస్ డబ్బులు పడడం లేదని సంబంధిత అధికారిని వివరణ కోరగా ప్రభుత్వం నుండి మాకు వచ్చిన వరకు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశామని వారు తెలిపారు. మిగిలిన రైతులకు ప్రభుత్వం బోనస్ విడుదల చేయగానే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.

# కుల గణన కాదు.. కుట్రల గణన

**ప్రభుత్వం విడుదల చేసిన సర్వే తప్పులు తడకగా ఉన్నది**

**ఖమ్మం జిల్లా టిడిపి నాయకులు**

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు విషయంలో కాంగ్రెస్ ఎలాగైతే ప్రజలకు మోసం చేసిందో, సమగ్ర కుటుంబ బీసీ కుల గణన విషయంలోనూ అలానే మోసం చేసిందనీ ప్రజలను నమ్మించి గొంతు కోసిందని అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన సర్వే తప్పుల తడకగా ఉన్నదని ఈ కుల గణనతో బీసీలకు న్యాయం జరుగుదు మాట దేవుడెరుగు పూర్తిగా అన్యాయం జరిగినట్టు స్పష్టంగా కనిపిస్తున్నదని టీడీపీ పార్లమెంట్ అడక్ కమీ టీ సభ్యులు కేతినేని హరీష్ తెలిపారు, గతంలో 51శాతంగా ఉన్న బీసీలు ఇప్పుడు 46 శాతానికి ఎలా పడిపోయారని ప్రశ్నిస్తున్నారు. కొత్తగా ముస్లిం బీసీలుగా రిపోర్టులో చేర్చడం బీసీల జనాభా పెరిగిందని చెప్పే ప్రయత్నమే తప్ప మరోటి కాదు. బీసీ జనాభాను తక్కువ చేసి చూపెట్టడం అంటే బీసీలకు హక్కుగా రావాల్సిన రాజకీయ ఆర్థిక సామాజిక అవకాశాలను అందకుండా చేయడమే అవుతుందని రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానంలో మరో వైఫల్యం కూడా స్పష్టంగా కనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలని తెరపైకి తీసుకొచ్చింది. కాబట్టి భవిష్యత్తులో వారికి ఏ క్యాటగిరీలో రిజర్వేషన్లు ఇస్తుందో రేవంత్ ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. ప్రవేశపెట్టిన కుల నివేదికతో బండారం బయటపడిందనీ టిడిపి శ్రేణులు మండిపడ్డాయి,ఎస్సీ వర్గీకరణ బిల్లుపై గవర్నర్ ఆమోదించి సంతకం చేయకుండా వర్గీకరణ చేసామని చెప్పుకోవటం ఎస్సీ లను మోసగించటం కాదా అని మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని, ఏపీలో మా ప్రభుత్వం మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెనుకబడిన కులాలకు అన్ని రంగాలలో పెద్దపీట వేసారని వారిని చూసి నేర్చుకోవాలని మేము ఈ వేదికగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. రిజర్వేషన్ ల విషయంలో గందరగోళం సృష్టించద్దని ప్రజలను మోసం చేయొద్దని తెలుగుదేశంపార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు, లేని పక్షంలో వెనుకబడిన వర్గాలను కలుపుకొని తెలుగుదేశంపార్టీ వారికి రావలసిన రిజర్వేషన్ కోటా వచ్చేవరకు ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు, ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటి సభ్యులు కేతినేని హరీష్, కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, మండపల్లి కోటేశ్వరరావు, చుండూరు రాజరాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్, కర్నాటి అశ్విని కుమార్, మల్లెంపాటి లహరిన్, నాగాండ్ల లక్ష్మణ్, బోడేపూడి రవి, వెంకటేశ్వర రావు, నూకరపు కోటి, మద్దినేని శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



# మండలాల్లో మొదలైన కార్యకర్తల సమావేశాలు

## చర్చలతో వేడెక్కుతున్న గ్రామాలు

## అభ్యర్థుల ఎంపిక గ్రామస్థాయి నాయకులకే వదిలివేత

*చిట్యాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*
స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం శిక్షణ కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నిర్వహణ కోసం సర్వం సిద్ధం చేయాలని ఎన్నికల కమిషన్ ఆయా జిల్లా, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులను ఆదేశించడంతో ఎన్నికల వేడి ఒక్కసారిగా వేడెక్కుతోంది. ఎన్నికల విషయమై వివరణ కోరుతూ ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించింది. జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. జిల్లా, మండల, ప్రాదేశి క ఎన్నికల నిర్వహణతో పాటు, గ్రామపంచాయతీ ఎన్నికలను సైతం దశలవారీగా పూర్తి చేయాలనీ ఇందుకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు సైతం ఈనెల 15 వరకు పూర్తిచేయాలని సంకల్పించింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పూర్తి వివరాలను, పో లింగ్ బూత్ లను సిద్ధం చేసి నివేదికలను జిల్లా కలెక్టర్లకు అందించాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. మండల, గ్రామస్థాయిలో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో



అభివృద్ధి నిధులు రాక , మండల, గ్రామస్థాయిల్లో సమస్యలు పేరుకుపోయాయి. స్పెషల్ ఆఫీసర్ల బాధ్యతలు సక్రమంగా నిర్వహించినప్పటికీ నిధులు లేక గ్రామాలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. ఈ విషయాలన్నీ ఆకళింపు చేసుకున్న ప్రభుత్వం ఎట్టకేలకు ఎన్నికల నిర్వహణ కోసం దిగొచ్చి ప్రక్రియను వేగవంతం చేస్తుంది. రెండు వారాల్లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమైంది. ప్రభుత్వ ఆదేశాలతో ఎలాగైనా తమ పార్టీల నాయకులను గెలిపించుకోవాలనే సంకల్పంతో సభలు సమావేశాలు నిర్వహించేందుకు ముందుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బి ఆర్ ఎస్ పార్టీ మండలంలోని జూకల్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని శనివారం నిర్వహించింది. పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, అలాగే ఆదివారం బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశాలను ఆదివారం నిర్వహించింది. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రచారహస్త్రాలుగా చేసుకుని అత్యధిక సంఖ్యలో జిల్లా, మండల, గ్రామ, స్థాయిలలో నిర్వహించే చైర్మన్ లు ఎంపీపీ, జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ల స్థానాలను కైవసం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. పరకాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని తెలిపారు. అయితే ఈ సందర్భంగా అభ్యర్థుల ఎంపిక గ్రామస్థాయి నాయకులకు, కార్యకర్తలకు వదిలేసినట్లు తెలుస్తుంది . ఇది ఇలా ఉండగా గ్రామస్థాయి సర్పంచ్, స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీల వారీగా చర్చతో గ్రామాలు వేడెక్కుతున్నాయి. జిల్లావ్యాప్తంగా అధికార కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీల మధ్య పోటీలు ఉండబోతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ సూచనప్రాయ ప్రకటనలతో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించడం ఆసక్తిని రేపుతుంది. కొన్ని పార్టీలలో కొనసాగుతున్న విభేదాలను తొలగించేందుకు ఇన్చార్జిలు కుస్తీలు పడుతున్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లు తేలేవరకు పార్టీల అభ్యర్థులను సూచించడం కుదరదు. జిల్లా, మండల, గ్రామస్థాయిల్లో రిజర్వేషన్ల ప్రకటన అనంతరం మండలాల్లో మరింత రాజకీయ వేడి తాకనుంది. కొంతమంది ఉత్సాహకులు ఇప్పటికే పోటీల్లో నిలబడేందుకు డబ్బులు సైతం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం.

## జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం వినతిపత్రం అందజేత



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*
జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇప్పించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డికి ఆదివారం ఖమ్మం లోని మంత్రి క్యాంప్ ఆఫీస్ నందు నేలకొండపల్లి, కూసుమంచి జర్నలిస్టులు కలిసి వినతిపత్రం అందచేసారు. ఇళ్ళ స్థలాలు సమస్యను పరిష్కరించాలని వారు దయాకర్‌రెడ్డికి వివరించి చెప్పారు. ఇందుకు స్పందించిన దయాకర్‌రెడ్డి జర్నలిస్టుల కోరిక మేరకు స్థానికంగా ఇళ్ళ స్థలాలు ఇప్పించేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెంటమళ్ళ కోటయ్య,డేగల వెంకటేశ్వరరావు, ఎస్.నర్సింహారావు, మందుల నాగరాజు, వనం అచ్యుతరావు, గంజికుంట్ల వెంకన్న, గొలుసు ఆంజనేయులు, ఉపేందర్, మాతంగి భార్గవ్, సతీష్, లక్ష్మణ్, సైదులు, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల ఎదుర్కోళ్ల ఉత్సవం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



మండలంలోని ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీసీతా సమేత రామచంద్రస్వామి లక్ష్మణ హనుమా ఆలయంలో వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవముల కార్యక్రమాల్లో భా గంగా ఆదివారం స్వామివారికి, అమ్మవారికి వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, ఎదుర్కోళ్ల ఉత్సవములు, రామాయణ హవనము, మూలమంత్ర హోమము లు, పరివార హోమములు, నిత్యపూర్ణాహుతి, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణములు, మహాకుంభ ఆరాధనలు, ద్వారతోరణపూజలు, మంగళహారతులు, దైవ నామ స్మరణ భజనలు, పల్లకీసేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. చెరుకువాడ పద్మ వెంకటేశ్వరరావు దంపతులు పీటల పై ఆసీనులు కాగా ఈ కార్య క్రమాల్లో జనరల్ మేనేజర్ సీతారామిరెడ్డి దంపతులు,సెక్యూరిటీ డీజీఎం, ఆలయ సెక్రటరీ వెంకటేశ్వర్లు దంపతులు,భాస్కరాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,బొర్రా రాజగోపాలం,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*
సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి నూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు జరిగిన 26వ నెల నెల ఉచిత వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 168 మంది రోగులకు వైద్యులు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బిపి, ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్‌లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. నెలకు సరిపడా మందులను కేవలం రూ.100లకే అందించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వీకోటి భారవి ఎండి, డిఎం, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, ప్రముఖ వైద్యులు డాక్టర్
సుబ్బారావు 126 మందికి బిపి, షుగర్‌తో పాటు జీర్ణకోశ వ్యాధులకు ఇతర సాధారణ జబ్బులకు వైద్య సేవలు అందించారు. అలాగే, మరో 42 మందికి ఖమ్మం శరత్ మాక్స్ విజన్



వారిచే కంటి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంకు ప్రతి నెల ప్రజల నుంచి విశేషంగా స్పందన లభిస్తోందన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.
భవిష్యత్‌లో వీటికి అనుభందంగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. వైద్య సేవలను అందించిన వైద్యులకు, సిబ్బంది, వాలంటీర్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నెల రెండవ ఆదివారం షుగర్, బిపి జనరల్ వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలకు బిపి చెకప్ మాత్రలు వేసుకునే విధానంలో సేవలు అందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, ఎస్‌కే.తానీషా, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ తరుపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కేవి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు దండా సూర్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు వల్లంచెట్ల భాస్కరరావు, దండా సైదారావు, ఎస్‌కే.జమాల్‌పాషా, షేక్.అబ్దుల్‌రహీం, మంకెనపల్లి నర్సింహారావు, ఏలూరి కోదండరామారావు, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించడమే లక్ష్యం

### -డిసిహెచ్‌వో రాజశేఖర్‌గౌడ్

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*
జిల్లా లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డిసిహెచ్‌వో) డాక్టర్ కే.రాజశేఖర్‌గౌడ్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. హస్పిటల్ రికార్డులను ఆయన పరిశీలించారు. వార్డులకు వెళ్ళి రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హస్పిటల్స్ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం వైద్యంకు పెద్ద పీట వేస్తుందని ఆయన చెప్పారు. జిల్లా లోని హస్పిటల్స్‌లో మందుల కొరత లేదన్నారు. ప్రతి హస్పిటల్‌కు వచ్చే మందులను ఈ-ఔషధ్ పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు ఆయన చెప్పారు. హస్పిటల్‌లో మందులు ఉన్నాయా లేవా అనే విషయం పోర్టల్‌లో చేస్తే తెలిసి పోతుందని ఆయన చెప్పారు. ప్రభుత్వ దవాఖానాలకు రోగుల సంఖ్య పెరిగే విధంగా సేవలను అందచేస్తున్నట్లు ఆయన చెప్పారు. నేలకొండపల్లి పిహెచ్‌సికి ప్రహరిగోడ, ఆర్‌వో ప్లాంట్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి రఘురామిరెడ్డిని కోరగా నిధులు మంజూర్ చేయించారని ఆయన చెప్పారు.

# 200 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*
లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి వైరా వారి ఆధ్వర్యంలో ఆదివారం రాయగూడెం గ్రామం లోని జెడ్పీ హైస్కూల్ నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు
ప్రారంభించారు. ఈ కంటి వైద్య శిబిరంలో 200 మందికి కంటి వైద్య పరీక్షలను వైద్యులు నిర్వహించారు. అలాగే, 30మందికి కంటి ఆపరేషన్‌లు అవసరమని వైద్యులు గుర్తించారు. కంటి సమస్యల బాధితులకు ఆపరేషన్‌లను వైరా లోని లయన్స్ కంటి ఆసుపత్రి నందు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా స్థానికులకు మెరుగైన వైద్య సేవలను అందించడంతో పాటు వైద్య పరమైన సలహాలు, సూచనలు ఇస్తూ కంటి సమస్యల పై అవగాహన కల్పించినట్లు చెప్పారు. వైద్య శిబిరంను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి నేలకొండపల్లికి చెందిన శ్రీమల్లిఖార్జున మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్స్ వారు ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొర్లకుంట నాగేశ్వరరావు, లయన్స్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు శ్యాంబాబు, ఆప్తామాలజి డాక్టర్ రవిచంద్ర, లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది జి.నాగేశ్వరరావు, కే.గోపి, చిన్న, గ్రామ పెద్దలు నంబూరి రామారావు, బైరు లక్ష్మీనారాయణ, నంబూరి నరేందర్, బోయిన సారధి, గురవయ్య, వెంకటేశ్వర్లు, పానకాలు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




# కాళేశ్వరంలో మహా కుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం

**చూసి తరించిన భక్త జనం..**
**శివ నామ స్మరణతో మార్మోగిన దేవాలయ ప్రాగణం..**
**జయ జయ శంకర..హర హర శంకర అంటూ భక్తులు పెద్ద ఎత్తున పూజలు..**
**గోదావరి ప్రాణహిత సరస్వతి నదుల త్రివేణి సంగమం..**

*కాళేశ్వరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం ఆదివారం ఘనంగా జరిగింది. 42 సంవత్సరముల తర్వాత మహా కుంభాభిషేక మహాక్రతువుకు ఆదివారం వేదికయింది. గంగా, యమునా, సరస్వతి సంఘమైన ప్రయాగరాజ్ లో మహాకుంభమేళ జరుగుతున్న తరుణంలోనే



కాళేశ్వరంలోనీ త్రివేణి సంఘమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆదివారం ఉదయం సరిగ్గా 10:42 సుముహూర్తాన మహా కుంభాభిషేక ఘట్టానికి రుత్వికులు శ్రీకారం చుట్టారు. 7 నుండి 9వ తేది వరకు మూడు రోజుల పాటు జరిగిన క్రతువులో 3వ రోజు కుంభాభిషేక మహోత్సవ ఘట్టంలో భాగంగా విశేష పూజలు చేశారు. శత చండీ పారాయణం, సహస్రఘట్టాభి షేకం తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి సహస్ర ఘట్టాలతో విశేష అభిషేకాన్ని ఘనంగా జరిపారు. ఆదివారం ఉదయం 10 గంటల 42 నిమిషాలకు వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య శృంగేరి పీఠానికి సంబంధించిన తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతిచే కుంబాభిషేక మహోత్సవం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు. కాళేశ్వరంలో మహా కుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో విశేష పూజలు చేశారు.



## పద్మశాలి సంఘం మండల అధ్యక్షులుగా జల్లారపు ప్రసాద్

*మల్హార్ రావు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టిఆర్పీఎస్)మండల అధ్యక్షులుగా మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన జల్లారపు ప్రసాద్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో టిఆర్పీఎస్ అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ కు జిల్లా, రాష్ట్ర కార్యవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పద్మశాలిల ఐక్యతకు,సంఘ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్, రాష్ట్ర నాయకులు ముడితనపెల్లి ప్రభాకర్, కొలిపాక ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కుసుమ శ్యాం ప్రసాద్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతం అనీల్ కుమార్ పాల్గొన్నారు.

## మహాకుంభాభిషేకంలో పాల్గొన్న సొసైటీ చైర్మన్

*మల్హార్ రావు,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*



ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహిస్తున్న మహా కుంభాభిషేక కార్యక్రమంలో తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య పాల్గొన్నారు.రాష్ట్ర మంత్రులు దుద్దుల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ గార్ల ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహించిన కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొనే అదృష్టం దక్కడం తనకు చాలా ఆనందంగా ఉందని చైర్మన్ తెలిపారు.

## వేద పండితుల ఆధ్వర్యంలో మహా కుంభాభిషేక మహోత్సవ వేడుకలు

*కాళేశ్వరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరముక్తేశ్వర స్వామి దేవాలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో మహా కుంభాభిషేక మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితర అధికారులు పాల్గొన్నారు. వేదమంత్ర ఘోషతో, భక్తుల ఉత్సాహభరిత సహకారంతో ఈ మహోత్సవం విశేషమైన భక్తిశ్రద్ధలతో సాగింది.



## కుల బహిష్కరణ అనేది అర్ధరహితమైన ఆరోపణ

**కేవలం కల్లుగీయని వారికి చెట్లు కేటాయించలేదు**

**గౌడ సంఘం ప్రెసిడెంట్ మాచర్ల రామస్వామి**

*మల్హార్ రావు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో తనను కుల బహిష్కరణ చేశారంటూ చేసిన ఆరోపణలలో ఎలాంటి నిజం లేదని గౌడ సంఘం ప్రెసిడెంట్ మాచర్ల రామస్వామి గౌడ్ అన్నారు. తాడిచర్ల గ్రామంలో రెండు గౌడ సంఘాలు అందుబాటులో ఉన్నాయని అందులో ఒకటైన మాచర్ల పల్లె సంఘంలో కులవృత్తిని నమ్ముకొని కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్క సభ్యుడికి తాడి చెట్లు కేటాయించడం జరిగిందని అందులో ఎలాంటి తారతమ్యాలు లేకుండా పాళ్ళు ఇవ్వడం జరిగిందని తెలిపారు.సంఘంలోని అందరి సభ్యుల అభిప్రాయం మేరకు కేవలం తాళ్లు ఎక్కని వారికి మాత్రమే తాడిచెట్లు కేటాయించలేదని ఆయన తెలిపారు.చెట్లు ఎక్కనివారికి తాడిచెట్ల కేటాయింపు చేస్తే కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఇతర సభ్యులకు అన్యాయం జరుగుతుందనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఇట్టి నిర్ణయంతో ఏ సభ్యునికి ఎలాంటి నష్టం జరగలేదని, తాడి చెట్టు ఎక్కి ఉపాధి పొందే సంఘంలోని ప్రతి సభ్యుడికి తాడిచెట్లలో పాలు ఇవ్వడం జరుగుతుందని రామస్వామి అన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం నుండి గీత కార్మికులకు లభించే పెన్షన్ కోసం ఐడి కార్డు తీసుకొని పెన్షన్ పొందుతున్న సదరు వ్యక్తి కుల బహిష్కరణ చేశారంటూ గౌడ సంఘం సభ్యులపై అర్ధరహితమైన ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో పడి వ్యక్తి మృతి

*మహాదేవపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామంలోని ఎర్ర చెరువు వద్ద హసన్ పర్తి గ్రామం హనుమకొండ జిల్లాకు చెందిన మేడం నాగేందర్(46)అనే వ్యక్తి త్రాగిన మైకంలో బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య మేడం అనితా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేస్తున్నట్లు మహదేవ్ పూర్ ఎస్ఐ కే .పవన్ కుమార్ తెలిపారు.

## దేశ రాజధానిలో గెలుపు పై బిజెపి సంబరాలు

*మల్హార్ రావు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల మరియు కొయ్యూరు సెంటర్లో ఆదివారం బిజెపి నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి. దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా పార్టీ మండల అద్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండ శ్రీకాంత్ మాట్లాడుతూ వ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలలో క్రమంగా నమ్మకం పెరుగుతుందని దానికి నిదర్శనమే ఢిల్లీ ప్రజల తీర్పు అని ఆయన అన్నాడు. ప్రపంచ దేశాలలో భారత్ ను అగ్రరాజ్యంగా నిలిపే సత్తా మోదీకి మాత్రమే ఉందని దేశ ప్రజలు ప్రగాఢంగా నమ్ముతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా అవినీతిలో కూరుకుపోయిన పార్టీలకు మనుగడ లేదని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో కమలం వికసిస్తుందని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మంథని అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మల్కా మోహన్ రావు, జిల్లా గిరిజన మోర్చా సభావత్ నాగరాజు, సీనియర్ నాయకులు, అక్కల రమేష్, ఇండ్ల అశోక్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు జంగా నారాయణ, రాజశేఖర్, రాళ్ళబండి ప్రశాంత్, అంగజాల రాకేష్,జొన్నల శేరాలు, రాగం విజయ్ కుమార్, నారమళ్ళ రంజిత్, హరీష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రురాలుకి పూర్వ విద్యార్థులఆర్థిక చేయూత

*గణపురం జనవరి 09 ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రానికి చెందిన చిన్ననాటి స్నేహితురాలు బండి శ్రీలతకు ఆమెతో కలిసి చదువుకున్న 199495 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.5 వేలను ఆదివారం అందజేశారు ఆమెకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పుప్పాల దీపక్ పటేల్ గిట్ల తిరుపతి లింగంపల్లి చందర్ రావు దేవి శెట్టి రామకోటయ్య బూర రాజగోపాల్ గౌడ్ కరుణాకర్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

# స్థానికంలో ఏకగ్రీవాలు ఏంటీ?

**పౌరుడి ప్రాథమిక హక్కు కాలరాయడం కాదా !**

**తమ విజ్ఞతతో ఉన్న వారినే గెలుపుకుంటారు ఎన్నికలు నిర్వహించాల్సిందే.. !**

**లేకుంటే ఖినోటాఖి ఉందంటున్నారు**

*(పరకాల ప్రభాతవార్త)*

ముంచుకొస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక స్థానాలను సాధించుకోవాలని అధికార పార్టీ పాచికలు పారిస్తోంది. గతంలో జరిగిన పరకాల పురపాలక సంఘంలో 22 కౌన్సిలర్ స్థానాలకు ఓటింగ్ జరగలేదు. ఆ 22 స్థానాలలో అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యే 11 స్థానాలను ఏకగ్రీవం చేశారు. మిగతా స్థానాలను ఎన్నికలు నిర్వహించారు. అందులో కౌన్సిలర్ స్థానాలను 17 గెలుచుకుంది. కాంగ్రెస్ దక్కించుకుంది. భారతీయ జనతా పార్టీ 4 కౌన్సిలర్ స్థానాలు గెలుచుకున్నారు. ఏకగ్రీవమైన కౌన్సిలర్ లలో ఒకరు మరణించగా ఉప ఎన్నిక నిర్వహించగా బీఆర్ఎస్ నుంచి బీజేపీ దక్కించుకుంది. స్థానిక సంస్థల పరంగా తమకు బలముందని వచ్చే ఎన్నికల్లో 22 స్థానాలను గెలుచుకోవాలని పార్టీ శ్రేణులను ఉత్తేసితులను చేస్తోంది. రాష్ట్రంలో తమకే అధికారంలో ఉన్నామనే ధీమాతో అడుగులు వేస్తోంది. అయితే పరకాల నియోజకవర్గంలో స్పీడ్ బ్రేకర్ లాంటి విభేదిత వర్గాలు ఆటంకాలు సృష్టించాలని చూస్తున్నాయి. తొలుత జరిగి పురపాలకలలో గెలిచి స్థానాలు దక్కించుకోగా ఉప ఎన్నికలో గెలిచి మరో స్థానాన్ని సాధించింది. బీజేపీ వారు తప్ప, బీఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్ లతో సహా వారి అనుయాయులందరూ తొలుత కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారు తెలంగాణ ఉద్యమంలో అధికారం చేపట్టడంతో టీఆర్ఎస్ లో చేరి పదవులను దక్కించుకున్నారు. తిరిగి అదే తరహాలో పీఛే ముడ్ అంటూ కాంగ్రెస్ లో చేరిపోయారు. పాతకాపులమే కదా... వచ్చే ఎన్నికల్లో గెలుపు సాధించవచ్చనే వారిలో నెలకొని ఉంది. దీనికి ఆ పార్టీలో ఏకత్వంతో భిన్నత్వ స్థితి అలుముకుంది. అధిష్టానం నిర్ణయించిన పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవంగా గెలిపించుకోవాలని రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అయితే పరకాల ప్రాంత ప్రజానీకానికి మాత్రం ఏకగ్రీవం అనే మాట మంట రేపుతోంది. దాని ఫలితాన్ని 5 + 5 సంవత్సరాల పాటు చవిచూసిన అనుభవాన్ని మననం చేసుకుంటున్నారు. ఏకగ్రీవంగా గెలిచిన కౌన్సిలర్ లు చేసిన వృద్ధి శూన్యం. ఏకగ్రీవంగా గెలిచిన గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని మొండి చేయించారని, ప్రస్తుతం కూడా ప్రజలు విమర్శిస్తున్నారు. ఎంతో ఆర్భాటంగా చేపట్టిన వనవిహారాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డు లాంటివి ప్రకటించి, నిధులు ఇవ్వకుండానే గ్రామాల్లోని సర్పంచ్ వద్ద సామంతులవలె వారి వద్ద నుంచి ఖికప్పంఖి క్రింద పనులు చేయించి అప్పులు మిగిల్చి చిప్ప చేతికందించారని అంటున్నారు. ఈ క్రమంలో ఈసారి ఎన్నికలలో ఉపసంహరించుకునే పిరికి వారు నామినేషన్ లు వేయవద్దని బాధిత ఓటర్లు అంటున్నారు. ఓటు ప్రతి భారత పౌరుడి జన్మ ప్రాథమిక హక్కు అనే విషయాన్ని విస్మరించకుండా సజావుగా ఎన్నికలు జరిపించేలా ఎన్నికల సంఘం ఆదేశించాలని పరకాల ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి పరీక్షలకు ఎంపికైన అరవింద స్కూల్ విద్యార్థులు

*ఖిలా వరంగల్,ప్రభాతవార్త*

వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 8 మంది ఆదివారం ఖమ్మం పట్టణ శివారు లోని స్వర్ణ భారతి ఇంజనీరింగ్ క ళాశాలలో జరిగిన ఇండియన్ ట్రి లియంట్ ఒలంపియాడ్ స్టేట్ సె కండ్ లెవెల్ ఎగ్జామ్ వ్రాశారు.గత నవంబర్ నెలలో జరిగిన స్టేట్ ఫస్ట్ లెవెల్ ఎగ్జామ్ కు పాఠశాల నుండి 41 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరు కాగా 8 మంది స్టేట్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్ కు ఎంపిక అయ్యా రు.వారిలో బి రిషిత, ఆర్ భవిత శ్రీ, ఎన్ విజయ లక్ష్మి, ఎస్ సంకీర్తన, ఎ స్ శాలిని, కె రితిక్ శ్రేయేష్,కె సు శాంత్, ఎన్ కార్తికేయలు ఉన్నారు. ఈ పోటీ పరీక్షలో తెలంగాణ, ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి 125 పై చిలుకు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వరుసగా 2వసారి కూడా స్టేట్ లె వెల్ ఒలంపియాడ్ ఎగ్జామ్ కు సెలెక్ట్ అయ్యారని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం ద్వారా మా శ్రమే సాధ్యమైందని అన్నారు. వి ద్యార్థులను ఉన్నతంగా తీర్చిది ద్దడానికి అన్ని సౌకర్యాలు కల్పి స్తున్నామని తెలిపారు. సందర్భంగా విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి, విద్యార్థినీ,వి ద్యార్థులు పాల్గొన్నారు.




## టిఆర్ఎస్ కండువా కప్పుకున్న జెత్రం తండా, విద్యానగర్ తండా వాసులు

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 9*

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు.బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. రాయపర్తి మండలం జెతురం తండా గ్రామ పంచాయతీ పరిధిలో రావుల తండా, జెతురం తండా నుండి భారీ ఎత్తున 150 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనిత, జాటోత్ కమలమ్మ, నాతవత్ కాంతి, అంగోత్ మంజుల, జాటోత్ సంగీత, మంజుల, మంజుల, విజయ, బోడి, మమత, సోనా, సత్యమ్మ, తార, భద్రమ్మ తదితరులు బిఆర్ఎస్ పార్టీ లో చేరగా వారికీ గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన. ఖిఖిఖి ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ , మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు ఖిఖిఖి ప్రతినిధి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్,



మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ..లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, ఎల్లస్వామి, కోలా సంపత్, జాటోత్ అనిల్ నేతవత్ శ్రీధర్ నర్సింహా భద్రు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## అవినీతి నేతలకు ఓ చెంపపెట్టు..

### ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి

*పరకాల ఫిబ్రవరి 9 (ప్రభాత వార్త )*

ఢిల్లీ ప్రజలు అవినీతి నాయకులకు ఓ చెంప పెట్టు లాంటి తీర్పును ఇచ్చారని, ఇది ప్రజల విజయమని ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు . లిక్కర్ స్కామ్ తో పాటు ఎన్నో అవినీతి దందాలకు పాల్పడ్డ ఆప్ నేతలకు ఢిల్లీ ప్రజలు చక్కటి బుద్ధి చెప్పారన్నారు. అవినీతిలో కూరుకుపోయిన రాజకీయ నేతలు



ఇప్పటికైన తమ వంకరబుద్ధి మార్చుకోవాలని, లేనట్లయితే పుట్టగతు లుండవని వెంకటేశ్వర్లు హెచ్చరించారు.ఢిల్లీలో బీజేపీ గెలుపు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో పెరిగిన అభివృద్ధి ఫలితంగానే ఢిల్లీలో భారీ మెజారిటీ సాధించడం జరిగింద న్నారు. ఆప్‌ను చిత్తుగా ఓడించడం గొప్ప ఆనందం ఇచ్చిందని తెలిపారు.గత ఎన్నికల తీర్పునకు భిన్నంగా డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. మరోసారి మోదీ నాయకత్వానికి ఢిల్లీ ఓటర్లు జైకొట్టారని అన్నారు.ఆప్ వాగ్దానాలను ప్రజలు విశ్వసించలేదని అన్నారు. ఆప్ నేతలు అధికార దుర్వినియోగం చేశారని విమర్శించారు. సామాన్యుడిని అని చెప్పుకునే కేజ్రీవాల్ ఆడంబరాలకు పోయి అవినీతికి పాలనలో కురుకుపోయారు అన్నారు. ఢిల్లీలో బీజేపీ పార్టీ మోడీ నాయకత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది అన్నారు.మోదీ అంటేనే విశ్వాసం, నమ్మకం ఇచ్చిన హామీలను అమలు చేస్తారాని చెప్పారు. ప్రజలకు మేలు చేసేలా బిజెపి పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు.ఇక కాంగ్రెస్ పార్టీ అయితే ఒక స్థానంలో కూడా గెలవలేకపోయింది కనీసం ఒక అసెంబ్లీ స్థానంలో కూడా రెండో స్థానంలో లేదు చేసిన ప్రతి చోట మూడో స్థానంలో ఉండిపోయారు అన్నారు.

## బీసీ నాయకుల సమావేశంలో పాల్గొన్న మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

*ఫిబ్రవరి 9, ప్రభాతవార్త బాలసముద్రం :*

భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ భవన్లో నిర్వహించిన బీసీ నాయకుల సమావేశంలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. వారి వెంట కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడుతల సారంగపాణి, సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, నార్లగిరి రమేష్, విద్యార్థి విభాగం నాయకులు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీసీల రిజర్వేషన్లు, కుల గణన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.



## ఎక్స్ ప్లోరికలో బిన్నువ వార్షికోత్సవ వేడుకలు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జ్యోతినగర్ లోని పారమిత ఎక్స్ ప్లోరిక పాఠశాల వార్షికోత్స వాలు పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో"బిన్ను వ " అనే పేరుతో ఘనంగా ఆదివారం జరిగాయి. జీవితంలో ప్రతి దశలో ఆలోచనలు, అభిప్రాయాలు, ధృవీకరణలు మారిపోతుంటాయి. బాల్యంలో పల్లవించు ఆలోచనలు, యువవయస్సులో ఏర్పడే కలలు, మధ్య వయస్సులో బాధ్యతలు, వృద్ధాప్యంలో ఉండే అంతర్గత శాంతి అన్నీ ఆలోచనల పరిణామాన్ని నిరూపిస్తాయి. "బిన్నువ" కార్యక్రమం ఈ మార్పులను ప్రతిబింబించటానికి రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా మనిషి జీవితం యొక్క ప్రతి దశను ప్రతిబింబించేలా విద్యార్థులు సృజనాత్మక ప్రదర్శనలు, కళాత్మక నృత్యాలు, నాటకాలు, శాస్త్రీయ సంగీత ప్రదర్శనల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేసారు.ఈ కార్యక్రమములో భాగంగా పాఠశాల చైర్మన్ డా .ఇ.ప్రసాద్ రావుగారు మాట్లాడుతూ "బిన్నువ" కార్యక్రమం ద్వారా విద్యార్థులకు జీవితంలో ఆలోచనల మార్పు గురించి అవగాహన కల్పించడం, వారి భావోద్వేగాలను, సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఒక మంచి వేదికను అందించడం పాఠశాల ప్రధాన ఉద్దేశ్యమన్నారు.విద్యార్థులలో ధృడమైన ఆలోచనా శక్తి, సానుకూల దృక్పథం, మరియు వ్యక్తిత్వ అభివృద్ధి చాల ముఖ్యమని తెలిపారు . ,

# ములుగులో ఘనంగా పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పి ఆర్ టి యు లక్ష్యం**
**పి ఆర్ టి యు ములుగు జిల్లా అధ్యక్షుడు వేం యాకుబ్ రెడ్డి**





**ములుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టిఆర్టియు ముందుకు పోతుందని పిఆర్టియు సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు రెడ్డి అన్నారు. పిఆర్టియు సంఘం 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ముందు పిఆర్టియు జెండాను ఆయన ఎగురవేసిన అనంతరం మాట్లాడారు. సంఘం ఆవిర్భావం నుండి ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్నో పరిష్కరించాలని ఆయన తెలిపారు. భాషా పండితుల అప్రిడేషన్, మహిళలకు ఐదు లీవులు, చైల్డ్ కేర్ లీవ్ లు, 30 ఫిట్మెంట్తో గతంలో పిఆర్సి ఇప్పించడంతోపాటు ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించిన ఘనత ఒక పిఆర్సి సంఘానికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుల కు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, మాజీ జిల్లా అధ్యక్షులు రమేష్ రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి, పెండ్యాలసలేంద్రం, జిల్లా నాయకులు బండి ప్రవీణ్, సూత్రాల రవి, అంగోత్రి రాజు మల్లయ్య, మండల బాధ్యులు నడిచెర్ల రాజయ్య, ముకుంద రెడ్డి, నాయకులు శివప్రసాద్, తొడుపునూరు కిషోర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కొమురయ్య మృతదేహానికి నివాళులర్పించిన సారంగపాణి



**ములుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల కేంద్రం లో శనివారం సాయంత్రం నాలుగు గంటల ముప్పై నిమిషాలకు పరమ పదించిన ముప్పు కొమురయ్య గారి పార్థివ దేహాన్ని పరామర్శించిన తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డేపల్లి సారంగపాణి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిక్కుల రాములు వెంకటాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొంపల్లి రాజిరెడ్డి మరియు వెంకటాపూర్ రజక సంఘం నాయకులు. నల్లగిరి రవీందర్ రాచర్ల సాయిలు నార్ల గిరి శ్రీను, రెడ్డిరాజు చంద్రయ్య, మాచర్ల రాజయ్య రాచర్ల తిరుపతి సాంబరాజు దేవేందర్ సాంబరాజు కిరణ్ ముప్పు రమేష్, పూర్ణానందర్ మరియు వెంకటాపూర్ కుల పెద్దలు కుల సంఘం నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.

# మంగాపేటలో ఉచిత వైద్య శిబిరం

**కూరపాటి హాస్పిటల్ సహకారం తో కూరపాటి ఫౌండేషన్, జ్వాలా చారిటబుల్ ట్రస్ట్.**






**మంగపేట ఫిబ్రవరి9, ప్రభాత వార్త.** మంగపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మంగపేట జడ్ పీ హెచ్ ఎస్ హై స్కూల్ లో ఉచితంగా మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. సుమారుగా 200 మందికి పైగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేష్ ఎం ఎస్ జనరల్ సర్జన్ మాట్లాడుతూ ఆధునిక జీవన విధానం లో వచ్చిన మార్పుల వలన ప్రజలు వారి ఆధునిక జీవన విధానంలో జంక్ ఫుడ్ కి అలవాటు పడి రోజుకు 5 లీటర్ల వాటర్ మరియు పీచు పదార్థాలు తీసుకోకపోవడం వలన ఫైల్స్ , ఫిషర్,ఫిషలా వంటి వ్యాధులతో బాధ పడుతున్నారు అలాంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోజుకు 5 లీటర్ల వాటర్ మరియు పీచు పదార్థాలు తీసుకోవాలని డాక్టర్ కూరపాటి రమేష్ సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి రాధిక ఎం ఎస్ ఓ బీ జీ స్త్రీ వైద్య నిపుణులు మాట్లాడుతూ స్త్రీలలో తరుచుగా వచ్చు గర్భసంచి సమస్యలు అండాశయా కంతులు గురించి మాట్లాడుతూ ఒకవేళ ఆపరేషన్ అవసరం అయితే ల్యాప్రో స్కోపిక్ ద్వారా అతితక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేస్తామని తెలియపరిచారు అనంతరం ఇద్దరు డాక్టర్స్ కి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ తరుపున సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కూరపాటి హాస్పిటల్ హనుమకొండ డాక్టర్ కూరపాటి రమేష్ ఎం ఎస్ జనరల్ , ల్యాప్రో స్కోపిక్ డాక్టర్ కూరపాటి రాధిక ఎం ఎస్ ఓ బీ జీ స్త్రీ వైద్య నిపుణులు మరియు వారి బృందం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మరియు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయండి.

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కన్వీనర్. ఎండి అంజాద్ పాషా పిలుపు**



**ములుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని రైతాంగ ఉద్య మాలను ముందుకు తీసుకపోవడం కోసం. రైతాంగ సమస్యల పరిష్కారం కొరకు. ఫిబ్రవరి 12వ తేదీన జరిగే రైతు సంఘం జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ ఎండి అంజాద్ పాషా పిలుపు నిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జరుగు మహాసభలలో ములుగు జిల్లాలోని రైతాంగ ప్రతి నిధులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ములుగు జిల్లా రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశం పద్మ గారు హాజరవుతున్నారు అన్నారు. ములుగు జిల్లాలోని రైతుల అభివృద్ధి కొరకు రైతాంగ సమస్య లు సాగునీరు భూపట్టాలు గిట్టుబాటు ధర నాణ్యమైన విత్తనాల కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేయాలని అన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెంకటాపూర్ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ**



**ములుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు సూచనలు ప్రకారం పట్వారిపల్లి గ్రామంలో మారాపెల్లి రాజయ్య చనిపోయిన సందర్భంగా వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ గారి ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్థిక చేయూతగా 100 ల బియ్యం, 10016 రూపాయలు అందిచడం జరిగింది. ఈ కార్య క్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షులు గుగులోతు తిరుపతి యూత్ అధ్య క్షులు యాదండ్ల రాకేష్ నాయకులు తెలుసురి ఓదెలు, అజ్మీరా దేవుసింగ్, భూక్యా కరణ్సింగ్ తనుగుల రాజు, సోని, ఆవుల రాజు, మాదారవేణి లింగస్వామి దుస్సా రమేష్ టౌతం గణేష్ ఊరపెద్ది స్వామి, సమ్మయ్య యాదండ్ల పెద్ద రవి వెంకటేష్ కొమురయ్య అనుమాండ్ల సత్య నారాయణరెడ్డి, పెంట సురేష్ ఆగ్రోస్, రమేష్ పోరిక సమ్మయ్య, అజ్మీరా ఫణికుమార్, నారెడ్ల మధుకర్, కొండపర్తి రమేష్, ఎర్రోజు చంద్రమోళి మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

## వరల్డ్ కన్స్యూమర్ రైట్ నేషనల్ డిప్యూటీ చెర్మన్ గ భూక్య జంపన్న నియామకం


**ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి ప్రపంచ వినియోగదారుల హక్కుల కమిటీ**



**ములుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ప్రపంచ వినియోగదారుల హక్కుల సమావేశం ఆదివారం రోజున ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగింది. ముఖ్య అతిథిగా వ్యవస్థాపకులు,చైర్మన్ నల్లమస శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. శాంతోష్ అధ్యక్షతన.. సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వరల్డ్ కన్స్యూమర్ రైట్ గురించి భూక్య జంపన్న గారు మాట్లాడుతూ నాణ్యత లోపించిన వస్తువులు కొనుగోలు చేసి వాడడం వలన పాయిజన్ అయ్యే అవకాశం ఉంది అలా అమ్మిన వారిని వినియోగదారుడు ప్రశ్నించాలి. ఒక వస్తువు పట్ల ప్రశ్నించినప్పుడే నాణ్యత లోపించకుండా ఉంచడం జరుగు తుంది. వినియోగదారుల సమస్యలు తీర్చటంలో ప్రభుత్వానికి వినియోగ దారునికి మధ్య వారిదిగా ప్రపంచ వినియోగదారుల హక్కుల కమిటీ తరఫున పనిచేస్తామని వస్తు సేవల వినియోగంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా నిత్యం పర్యవేక్షణ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని తెలియజే శారు.ప్రపంచ వినియోదారులలో హక్కులు అవకాశం కల్పించినందుకు జాతీయ ప్రపంచ వినియోదారుల హక్కుల సంఘం కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

*మంగాపేట ఫిబ్రవరి9, ప్రభాత వార్త*



జీవితంపై విరక్తితో ఓ వ్యక్తి బ్రిడ్జికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగపేట మండలంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల్లోకెళితే మండల కేంద్రం పద్మశాలి వాడకు చెందిన సురేష్ (37) ఏటూరునాగారం రామాలయం వీధికి చెందిన రేణుక అనే యువతిని పెళ్లి చేసుకున్నాడు. వారిద్దరూ బేకరీలో పని చేసుకుంటూ కొంత కాలంగా అక్కడే జీవిస్తున్నారు. మద్యానికి బానిసైన సురేష్ పనులకు వెల్లకుండా భార్యతో గొడవపడుతూ కాలం వెల్లదీస్తూ నెల రోజుల క్రితం మంగపేటలోని తన అక్క నర్సమ్మ ఇంటికి వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో అనారోగ్యానికి గురైన సురేష్ ను అక్క, ఆమె పిల్లలు ఏటూరునాగారంలోని సామాజిక ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించి భార్యకు సమాచారం అందించారు. ఈ క్రమంలోనే ఆదివారం గౌరారం వాగు బ్రిడ్జికి సురేష్ ఉరివేసుకుని కనిపించినట్లు స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు

# నేటి యువత అన్ని క్రీడ రంగాలలో పాల్గొనాలి

**మర్చిపోతున్న క్రీడలను మరొకసారి నేటి యువతకు పరిచయం చేసిన ఘనత అరుణోదయ యూత్ క్లబ్ వారిదే... ..**
**ప్రతి మనిషి శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు అవసరం**
**క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కూడా పెంపొందిస్తాయి....**
**నేటి యువతకు ప్రోత్సాహకరంగా 45 యేండ్ల పైబడిన వారు బాల్ బ్యాడ్మింటన్ కార్యక్రమంలో పాల్గొనడం హర్షణీయం... ..**
**45 యేండ్ల పైబడినవారు బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో పాల్గొనడం అభినందనీయం... .. మంత్రి సీతక్క.**





**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల కేంద్రంలోని దుంపెల్లి గూడెం రహదారి పక్కన మెరిట్ స్కూల్ గ్రౌండ్ నందు అరుణోదయ యూత్ క్లబ్ క్రీడా నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రసాదరావు, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బహుమతి పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గౌరవ దనసరి సీతక్క, విచ్చేసి బాల్ బ్యాడ్మింటన్ కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఆంధ్ర యూనివర్సిటీ, రెండవ బహుమతి కాకినాడ, మూడవ బహుమతి యలమంచిలి విశాఖపట్నం మరియు నాలగవ బహుమతి గోవిందరావుపేట(బి) జట్లు గెలుపొందారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ, అంతరించిపోతున్న బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించిన కొత్తపల్లి ప్రసాద్ రావు కీ అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. అలాగే నేటి యువత క్రీడలను మరిచి చరవాణిలో మునిగి తేలుతున్నారు అని, అందులోను బాల్ బ్యాడ్మింటన్ అంతరించిపోతున్న క్రీడ అని, నేటి తరం యువతకు బాల్ బ్యాడ్మింటన్ క్రీడ గురించి కూడా తెలియదని కానీ, అరుణోదయ యూత్ ఆధ్వర్యంలో 45 యేండ్ల పైబడిన వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో టోర్నమెంట్ పెట్టడం, టోర్నమెంట్ విజయవంతం చేయడం అసాధారణం అని, అయినను ఎంతగానో శ్రమించి నేడు టోర్నమెంట్ విజయవంతం చేయడం ఆనందంగా ఉందని, నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన 45 యేండ్ల పైబడిన క్రీడలు ఆడినవారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని అన్నారు. అలాగే నేటి యువత కూడా క్రీడల్లో పాల్గొని, క్రీడా రంగంలో రాణించాలని, యువతకు నేను ఎప్పుడు అండగా ఉంటానని, యువత క్రీడలకు తగిన ప్రోత్సాహకరం కూడా అందిస్తా అని అన్నారు. క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా చాలా ధృడంగా ఉంటారని అన్నారు. అలాగే గోవిందరావుపేట గ్రామం నుండి చాలా మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని, వారందరూ కూడా పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, గోవిందరావుపేట గ్రామం మొదటి నుండి కొత్త ఆవిష్కరణలు చేస్తున్నారని, క్రీడల్లో కూడా అంతర్జాతీయ స్థాయికి చేరుకున్న వారు ఉన్నారని అన్నారు. నేను కూడా నాకు తెలిసిన స్వచ్ఛంధ సంస్థల ద్వారా ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని, మీరు కూడా సేవలందించడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, గోవిందరావుపేట మండల అరుణోదయ యూత్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# అదోగతిలో తాడ్వాయి ఆర్టీసి బస్టాండు

**ప్రయాణికుల ప్రాంగణాన్ని గాలికి వదిలె,**
**పదేండ్లుగ అధికారులు పట్టిం చు కోలే,**
**అసౌకర్యలతొ ప్రయాణికులు అవస్తులు పడే,.**
**బస్సుల కోసం రోడ్డెక్కి ఎండలొ ఎదిరిచూపులు..**



**తాడ్వాయి ప్రభాతవార్త (09ఫిబ్రవరి)** ప్రయాణికుల కోసం ప్రభుత్వం లక్షలు ఖర్చుపెట్టి తాడ్వాయిలో బస్టాండును నిర్మించింది. ఆర్టీసి అధికారులు నిస్లక్షంతో దానినిపట్టింటుకోలేదు. ప్షయాణికుల ప్రాంగణమైన దీనిలొ సౌకర్యాలను ఏర్పాటుచేయలేదు. తాగునీరులేదు చేతిపంపు ఉంది. కానినీళ్లురావు, మరుగుదొడ్డు ఉన్నట్లె కానిపనిచేయవు. లైట్లులేక చీకట్లోనె ఉండవలసి వస్తుందని ప్రయణికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. బస్సులు లోపలికి రావడం లేదు.రోడ్డమీదనుంచి అటేపోతున్నాయి. బస్సులకోసం ప్రయణికులు రోడ్డుమీద గంటలతరబడి నిలబడి ఎదిరిచూడ వలసివస్తెంది. పదేండ్లుగ ఇదేపరిస్తితి నెలకుంది. కంట్రోలరును నియమిస్తె బస్సులు లోపలికి వచ్చేవి. అతన్ని నియమించక పోవడంతో పట్టించుకెనె అధికారులు లేకడ్రైవర్లు రోడ్డుమీదనుంచి అటువైపు గానెపోతున్నాయి. ఇప్పుడు మేడారం లొ మినిజాతర ఉంది. మండలం పరిదిలోని గ్రామాలనుంచి ప్రయణికులు మినిజాతరకు. వెల్లెందుకు మూటముల్లె, పిల్లాపాపలతొ బస్టాండెకు వస్తున్నారు. ఇక్కడినుంచి మేడారానుకి బస్సులు లోకల్ గనడ పడం లేదు. దీంతొమేడారం వెల్లెభక్తులు రోడ్డుపైనిలబడి మేడారం బస్సులు కోసం ఎండలొ నిలబడవలసి వస్తుందంటున్నారు. ఆర్టీసి అధికారులు ఇప్పటికైన తాడ్వాయి బస్టాండులొ సౌకర్యాలను ఏర్పాటు చేయలని కోరుతున్నారు. జాతరకు వెల్లెందుకు లోకల్ బస్సులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మినిజాతర ఈనెల 12 బుధవారం నుంచి గురు,శుక్ర,శని ,ఆది 13,,14, 15 తేదీలు జరుగుతుంది.ఈజాతరకు మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రమైన తాడ్వాయికి వస్తున్నారు. బస్టాండులొ సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. జాతరకు వెల్లేబస్సులకోసం రోడ్డుపైన ఎదురుచూస్తున్నామని ప్రయణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాడ్వాయి బస్టాండులొ తాగునీరు, లైట్లు, కరెంటు, బస్సులు లోపలికి వచ్చేందుకు కంట్రోలరును ఏర్పాటుచేస్తెనె బస్టాండు ఉపయోగంలోకి వస్తుంది. లేకపోతె పశువులకు నిలయంగా మారుతుంది. లేకుంటె నిరుపయెగంగా మిగులు తుందని ప్రయణికులు ఆరోపిస్తున్నారు.

## మినిమేడారానికి మెరుగైన వైద్యం

*తాడ్వాయి ప్రభాతవార్త(09 ఫిబ్రవరి)*

మినిమేడారానికి మెరుగైన వైద్యం అందిస్తామని డి,ఎం అండ్ హెచ్ ,ఓ గోపాల్ రావు అన్నారు. మేడారాన్ని ఆదివారం సందర్సించారు. దేవతలను దర్సించుకుని మొక్కులు సమర్పించారు. జాతరపరిసరాలను సందర్సించి వైద్య అధికారుల బృందంతొ చేపట్టే హెల్త్ క్యాంపులు, వైద్యశిబిరాలపై చర్చించారు. ఈసందర్బంగా మాట్లాడారు. మినిమేడారానికి తరలివచ్చె భక్తులకు మెరుగైన వైద్యం అదిస్తామని తెలిపారు.జంపన్నవాగు, ఆర్టీసి వైజంక్షన్, కళ్యాణమండపం, ఏరియాలలొతాత్కాలికంగా వైద్యశిబిరాలను ఏర్పాటుచేస్తారు. అత్యవసర ఔషదాలు అందుబాటులొ ఉంటాయి. ఈనెల12 నుంచి పూర్తిగా వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. 108 అంబులెన్న్ సేవలు అందుబాటులొ ఉంటాయి. ఈకార్యక్రమంలొ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీకాంత్, పవన్, రనదీర్, చంద్రకాంత్,వైద్యులు చిరంజీవి , డి,పి,ఎం సంజీవరావు, హెల్త్ అస్టెంట్లు చేలతిరుపతి, నాయక్, ముత్తయ్య, అనిల్, ఏ ఎన్ ఎం లు స్టాప్నర్సులు తదితరులు పాల్గొన్నారు.





# ఏటూరునాగారం వార్త

## పేదలను ఆదుకోవడమె కాంగ్రెస్ లక్ష్యం

**మృతుడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ,,**
**మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రేసు నాకులు,,**



**తాడ్వాయి ప్రభాతవార్త (09ఫిబ్రవరి)** పేదలను ఆదుకోవడమె కాంగ్రేసు పార్టీ లక్ష్యమని, మండలపార్టి ప్రసిడెంటు బొల్లు దేవెందర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని వడ్డాల మల్లయ్య అనారోగ్యంతొ మృతిచెందారు. ఆయ నదశ దిన కర్మకు ఆర్ధిక సహాయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసీ 5000 రూపాయలు అందించారు తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆదివారం ఈరోజున తాడ్వాయి మండలం , నర్సింగాపురం గ్రామానికి చెందిన వడ్డాల మల్లయ్య గారు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం చేశారు. రూపాయలు అందించిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ గారు, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , మండల నాయకులు కుర్రి పోషాలు ,పగిడి నాగరాజు, పిట్టల సారయ్య, కందికొండ సదానందం, ఆలేటి జైపాల్ రెడ్డి, గంట సాయి రెడ్డి, అనుమాండ్ల రాజి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## మేడారంపై నిఘూ నేత్రం

**భక్తులకు పటిష్టభద్రత,**
**ట్రాఫిక్ ఏర్పాట్ల పరశీలన,,**
**మొబైల్ బృందాలతొ గస్తీ,,**
**పోలీసుల వలయంలొ జాతర పరిసరాలు,.**

**తాడ్వాయి ప్రభాతవార్త (09ఫిబ్రవరి)** లక్షలాది మందిభక్తులు మొక్కులు సమర్పించే మేడారంపై పోలీసుశాఖ నిఘూనేత్రం పెట్టింది. ఆదివారం ఇసుకపోస్తె రాలనివిధంగా భక్తులు పోటెత్తిపోయారు. మేడారంలోని ఎనిమిది ప్రాంతాలలొ భక్తులు ఊపిరాడని విదంగా తరలివచ్చారు. ఎక్కువగా పోరుగున గలచత్తీష్ గడ్, రాష్టంనుంచి బారీగా తరలివచ్చారు. వాహనాలలో వచ్చిన భక్తులే బాగాఉన్నారు.వాల్లవాహనాలన్ని పార్కింగు స్తలాల్లొ కి పంపించారు. ఎల్లుండి బుధవారం మినిజాతర ఉంది. అయినప్పటికి ఈఆదివారం భక్తులు బారీఎత్తున వచ్చిముందస్తుగా మొక్కులు ఇస్తున్నారు. గద్దలపై ఊపిరి ఆడని విధంగా భక్కులు కిటకిటలాడారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలుడారం ఏరియాలొ ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు పటిష్టచర్యలు చేపట్టారు. పోలీసు టీమ్ లనుఏర్పాటు చేసినట్లు పస్రా సి,ఐ రవీందర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అద్వర్యంలొ పటిష్టచర్యలను పర్యవేక్షణ చేస్తున్నారు. అంతేకాకుండా మొబైల్ బృందాలను రంగంలోకి దింపారు జాతర పరిసర పరిసరాలను,ఎనిమిది సెక్టారులు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా భద్రతాచర్యలను చేపట్టారు. జిల్లాఎస్పి ఆదేశాల మేరకు జాతరపై భద్రత పటిష్టంచేశారు. కంట్రోల్ రూంద్వార నిఘూ నేత్రం,,,!! కంట్రోల్ రూం ద్వారనిఘూనేత్రం పరశీలన ఉంటుంది. బారికేడ్లవద్ద పోలీసు పెద్దట్ర అధికారి, సిబ్బంది ఉంటారు. గస్తీబృందం పర్యవేక్షణ చేస్తుంటారు.ట్రాఫిక్ కుటుంబం ఏర్పడకుండా నియంత్రణ చేస్తుంటారు. ఎక్కడైన అవాంచనీయ పరిస్థితిథులు ఎదురైతె సినియర్ అధికారి దృష్టికి సమస్య సమాచారం వాఖీటాకీ ద్వారా వెలుతుంది. జాతర పరిసరాలను పోలీసులు తమఆదీనంలోకి తెచ్చుకున్నారు.తొక్కిసలాటలేకుండా నియంత్రణ చర్యలు చేపట్టారు భక్తలరద్దీని తట్టుకునేందుకు క్యూలైన్ల ద్వారా భక్తలను గద్దెలపైకి పంపిస్తున్నారు. పోలీసులు ఎంతొ సంయమనం పాటిస్తూ పోలీసులు జాగ్రత్తచర్యలు తీసుకుంటున్నారు.

# మాదిగలకు 12 శాతం వాటా ఇవ్వాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్

*పరకాల ఫిబ్రవరి 9 (ప్రభాత వార్త )*

ప్రభుత్వం ప్రతిపాదించిన ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల వాటాలో మాదిగలకు 12 శాతానికి పెంచి మాదిగ జాతికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ కోరారు. ఆదివారం పరకాల మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ 9 శాతం ఇచ్చిన వాటా మాదిగ జాతికి సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టి రిజర్వేషన్ల పంపిణిలోని లోపాలను సరిదిద్ది మాదిగలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.15లక్షలు ఉన్న మాదిగలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తే, 32 లక్షలకు పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రావాల్సిఉందేనని ఆయన చెప్పారు. వర్గీకరణలో మాలలు కుట్రకు పాల్పడ్డారనిఆరోపించారు.రాష్ట్రంలోనూ మాదిగ, మాలలను రెండు గ్రూపులుగా విభజించాలని, ఆమలుకాని పక్షంలో నాలుగు గ్రూపులుగా వర్గీకరించాలని డిమాండ్ చేశారు.ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు, వెయ్యి గొంతుల్తో కార్యక్రమం వాయిదా పడిందని,ఆ కార్యక్రమంత్వరలో నిర్వహిస్తామని, తేదీ, స్థలాన్ని తర్వాత ప్రకటిస్తామని శంకర్ చెప్పారు. అనంతరం లక్ష్మి పురం గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా మంగళపల్లి రమేష్, ఉపాధ్యక్షునిగా మంగళపల్లి తిరుపతి చిలువేరు అనిల్,ప్రధాన కార్యదర్శిగా చిలువేరు తిరుపతి, కార్యదర్శిగా మంగళపల్లి రమేష్,చిలువేరు కుమారస్వామి,ప్రచార కార్యదర్శిగా మంగళపల్లి గని, కోశాధికారిగా మంగళపల్లి రాజు,గౌరవ సలహాదారులుగా చిలువేరు మల్లయ్య,చిలువేరు శంకర్, మంగళపల్లి కుమారస్వామి, రేణికుంట్ల సుభాష్, మంగళపల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా రేణికుంట్ల సిద్దు, మంగళపల్లి సాంబయ్య, మంగళపల్లి రాజు, బుచ్చయ్య, మంగళపల్లి సాయి,కొండలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగళపల్లి రాజయ్య,సాంబయ్య, మంగళపల్లి బుచ్చయ్య, చిలువేరు నరేష్, మాజీ వార్డు సభ్యులు మంగళపల్లి మహేష్, చిలువేరు తిరుపతి, మంగళపల్లి శివ, జాపత్రి రాజయ్య, మంగళపల్లి సతీష్, మహిళలు, విద్యార్థులు అనుబంధ సంఘ నాయకులు డప్పు కళాకారులు పాల్గొన్నారు.



# అడిగేవారు ఎవరు..?

## పరకాలలో దర్జాగా అక్రమ నిర్మాణాలు

## రాత్రికిరాత్రి వెలుస్తున్న దుకాణాలు

## మొద్దునిద్రలో టౌన్ ప్లానింగ్ అధికారులు

*(పరకాల ప్రభాత వార్త )*

పరకాల మున్సిపాలిటీలో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల జోరు సాగుతోంది. అనుమతి లేకుండా పెద్ద ఎత్తున నిర్మాణ పనులు సాగుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన రోడ్ల పక్కన ఖాళీగా ఉండే స్థలాలలో వాణిజ్య దుకాణాల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. రాత్రిపగలు తేడా లేకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం మొద్దునిద్రలో ఉండడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ప్రస్తుతం పరకాల పట్టణ పరిధిలోని బస్టాండ్ కూడలిలో పెద్ద సంఖ్యలో వాణిజ్య దుకాణాల నిర్మాణం జరుగుతోంది. ఈ ప్రాంతంలో వాణిజ్య దుకాణాలకు భారీగా డిమాండ్ ఉండడంతో వాటి నిర్మాణానికి అక్రమార్కులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇటీవల ఈ కూడలిలో పెద్ద సంఖ్యలో వాణిజ్య దుకాణాలు వెలిశాయి.ప్రధాన కూడలిలో వాణిజ్య దుకాణాల కొరకు విపరీతమైన డిమాండ్ నెలకొంది. పరకాలలోని బస్టాండ్ చౌరస్తా లో వాణిజ్య దుకాణాలకు అడ్వాన్స్ లు, వేల రూపాయల అద్దెలను చెల్లించడానికి వ్యాపారులు సిద్ధంగా ఉన్నారు. ఖాళీగా ఉన్న ప్రదేశంలో తాజాగా పదుల సంఖ్యలో తాత్కాలిక దుకాణాలు పుట్టుకొచ్చాయి. కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే తాత్కాలిక వాణిజ్య దుకాణాలు వెలిశాయి . ఈ దుకాణాల నిర్మాణంకు మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదు. స్థానిక రాజకీయ నేతల అండతో వాణిజ్య దుకాణాల నిర్మాణంను పూర్తి చేశారు. పట్టణ నడిబొడ్డున భారీ సంఖ్యలో వాణిజ్య నిర్మాణ పనులు అనుమతి లేకుండా సాగుతున్నా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అటువైపు చూడకపోవడం గమనార్హం. అనుమతి లేకుండా దుకాణాల ను అడ్డుకునే వారు ఎవరైనా ఉన్నారా.. అనే చర్చ నడుస్తోంది.



# తాత్కాలికంగా వాయిదాపడిన ప్రజావాణి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అలాగే మండల తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం, దీనితో పాటు రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సంబంధిత అధికారులకు ఎన్నికల విధుల నిర్వహణ పైన ముందస్తుగా శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహిస్తామన్నారు.



# కేంద్రప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలకేంద్రంలో ఉపాధి కూలీలకు లింకుపెట్టడం సరైంది కాదని, కేంద్రప్రభుత్వం రైతు రుణమాఫీ చేయాలని, పెరిగిన పెట్రోల్, డీజిల్ తగ్గించాలని నిరసన తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తాడెంరాములు, ఇంజ ఎల్లయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాబడ్జెట్ కాకుండా ప్రజలను ముంచే బడ్జెట్‌గా ఉందని, అన్నిరంగాల ప్రజలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేడు సోమవారం ఇందిరా పార్కు దగ్గర నిర్వహించే ధర్నాను అన్నివర్గాల ప్రజలు జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గంగరబోయిన సమ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మణెమ్మ, కలమ్మ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# దేవరుప్పుల కురుమసంఘం ఏకగ్రీవం

*దేవరుప్పుల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా కురుమ సంఘం ప్రధానకార్యదర్శి మల్లేష్, జిల్లా యూత్ అధ్యక్షుడు అధ్యక్షుడు సేవెల్లి మధు, జనగామపట్టణ కురుమ



సంఘం కోశాధికారి నోముల మహేష్, లింగాల గణపురం మండలఅధ్యక్షులు యూత్ దయ్యాల గణేష్ ఆధ్వర్యంలో ఆదివారం దేవరుపుల మండల నూతన కురుమసంఘంను ఎన్నుకున్నారు. నూతన గౌరవ అధ్యక్షులుగా తాటిపల్లి మహేష్ మండల కురుమ అధ్యక్షుడుగా మొటికే ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి కర్రె మల్లేష్, కోశాధికారి మరాటి కొండయ్య, ఉపాధ్యక్షులుగా మంగ వీరస్వామి, వాసర్ల ఐలయ్య, జోగు మహేష్, ప్రచార కార్యదర్శిగా దూడల రఘు, సంయుక్త కార్యదర్శిలుగా కర్రెశ్రీనివాస్, దేవర శ్రీను, భూమండ్ల శ్రీకాంత్, మండల కార్యవర్గ సభ్యులుగా పాశం శ్రీశైలం, కర్రెగట్టయ్య, మొటికే సతీష్, నాగులపల్లి వీరాంజనేయులు, మాజీ ఎంపీటీసీ దేవరఅనిల్, వాసర్ల ఉమేష్, జూకంటి కార్తిక్, వాసర్ల ప్రశాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కృషిచేయాలి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

డీసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి సూచనలతో గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో పడమటి కేశవాపూర్ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఎన్నికలు ఎప్పుడు



వచ్చినా ఎదురుకోవడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామశాఖ అధ్యక్షులు సంతోష్ రెడ్డి తెలిపారు. సమావేశంలో మండల సీనియర్ నాయకులు జంగిటివిద్యానాద్, మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, సీనియర్ నాయకులు బంధువుల శ్రీనివాస్ గౌడ్, అబ్బాస్, ప్రధాన కార్యదర్శి నరసింహయాదవ్, ఉపాధ్యక్షులు సుందు రవి, ఎర్రోళ్ల శివ, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు కాగిత గణేష్, నాయకులు జంగిటి రమేష్, కొమ్ము శ్రీధర్, బైనా ఆంజనేయులు, వడాల మధు, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, కాగిత వినయ్, బండారి భాస్కర్, ఆరుకొండ విజయ్‌కాంత్, ఆరుగొండ సాయిరాంతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరాటే విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

*నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

పట్టణంలోని మార్షల్ ఆర్ట్ శాటోకాన్ కరాటే పోటీలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మస్థర్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు మానసిక ఉల్లాసం వస్తుందని మార్షల్ ఆర్ట్ ఒక క్రీడా వంటిదని తమ నుండి మరొకరు నేర్చుకొనే విధంగా కృషి చేయాలని అన్నారు. విజేతలు ఉన్నత స్థాయి పోటీలలో పాల్గొనాలని రన్నరప్స్‌గా ఉన్న వాల్లు మెరుగైన శిక్షణ పొందాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేర్ మాస్టర్ రచ్చ శ్రీనివాస్, ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులు, పాల్గొన్నారు.



# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టండి: సిడిఎంఏ డాక్టర్ టి కె శ్రీదేవి

### వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులకు విజ్ఞప్తి

### క్యాంపు కార్యాలయం నుండి హాజరైన కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే....

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని సిడిఎంఏ డాక్టర్ టి కె శ్రీదేవి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్



కమిషనర్లు అధికారులతో వేసవి లో తాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి చేపట్టాల్సిన చర్యలపై హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం నుండి ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ లో సి డి ఎం ఏ పాల్గొని సమం ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బల్దియా కార్యాలయం నుండి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి నీ ఎదుర్కోవడానికి తీసుకుంటున్న చర్యలను కమిషనర్ వివరిస్తూ నగరంలోని నీటి లభ్యత జరగని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందని ఇందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరిగిందని, వార్షిక నిర్వహణ (ప్రణాళికలో) భాగంగా నీటి సరఫరా జరగని ప్రాంతాలకు త్రాగునీటిని అందించడానికి లీకేజీలను అరికట్టడం నీటి సరఫరా పైపు లైన్ లకు దెబ్బతిన్న ప్రాంతాలలో మరమత్తులు చేపట్టడం నూతన పైప్ లైన్లను ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రక్రియ టెండర్ దశలో ఉందని అది పూర్తికాగానే పనులు మొదలు పెట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ సంతోష్ బాబు సాంకేతిక నిపుణుడు హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కౌకొండలో మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేసిన డాక్టర్ చంద్రమోహన్ స్వేరో

నడికూడ, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :

మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన డాక్టర్ మేకల చంద్రమోహన్ స్వేరో గుండె వైద్య నిపుణులు తను పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో తన తోటి వైద్యుల సహకారంతో హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బందిచే కౌకొండ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు రక్తం ,బీపీ, షుగర్ ,క్యాన్సర్, గుండెకు సంబంధించిన ఈసీజీ , 2దీ ఎకో పరీక్షల తోపాటు జనరల్ ఫిజీషియన్లతో కూడా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం తను పుట్టిన గ్రామానికి వైద్య సేవలు తీసుకొని రావడం చాలా గొప్పగా ఉందని ఆయన చేసిన సేవకు తన తో చదువుకున్న స్వేరోలతో చంద్రమోహన్ ను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరో రాష్ట్ర కోకన్వీనర్ పుల్ల కిషన్ ,మాజీ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజేంద్రప్రసాద్, మేకల రాజ వీరు, మేకల రవి, శనిగరపు మహేష్ అఖిల్ సాంబయ్య పాల్గొన్నారు.



# కే యూ సి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బంది శ్రమదానం

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

పరిసరాల పరిశుభ్రత ద్వారా పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదారులకు



మరింత ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం కేయుసి పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ రవికుమార్ సిబ్బందితో కలసి కే యు పోలీసు స్టేషన్ ఆవరణలో ఉన్న చెత్తను తొలగించారు. దీంతో పాటు పోలీస్ స్టేషన్ ఆవరణలో పచ్చదనం కోసం పెద్ద మొత్తంలో మొక్కలను పెంపకం చేపట్టాలని స్టేషన్ సిబ్బందితో కలసి ప్రణాళికను రూపొందించుకొని త్వరలో మొక్కల ఏర్పాటుకు కెయూసి పోలీసులు సిద్ధమయ్యారు.

# ఉద్యమకారుడికి" యాది సభ" ఆశయాల అన్నం ముద్దగా పంచుకోవాలి: అంబటి నాగయ్య

భీమదేవరపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుడికి "యాది సభ" పాత్రికేయులు నిర్వహించారు. ఆదివారం రోజున పాత్రికేయుల మిత్రబృందం సీనియర్ రిపోర్టర్ ఆరకాల అజయ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య ఉద్యమకారుడైన చెప్యాల ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ పోరాట ఉద్యమకారుడు జేఏసీ నాయకుడు ప్రభాకర్ ఆశయాలను అన్నం ముద్దగా పంచుకోవాలని ప్రభాకర్ అన్న అభిమానులను కోరారు. తన ప్రేమను పంచి అందరి గుండెల్లో నిలిచిపోయి తన కుటుంబానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. బాబ్జి కళాబృందం అలాపించే గీతాలు



పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వంగరవి మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, హుస్నాబాద్ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి, బాబ్జి ,కొలుగురు రాజు మాడుగుల కొమురయ్య షరీఫ్ ఉద్దీన్ ఏదిలాపురం తిరుపతి మాచర్ల కుమార్ మండల సురేందర్ నరసింహ స్వామి దార్నా శ్రీనివాస్ ఊస కోయిల ప్రకాష్ రేణిగుంట్ల బిక్షపతి మాట్ల వెంకటస్వామి ఖండ సుధాకర్ చెప్యాల ప్రకాష్ ప్రభాకర్ అన్న కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు జెసి నాయకులు దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### -బోసన్ ఒక బోగస్

### -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలను మోసం చేసిందని బోసన్ ఒక బోగస్ అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని 50 హందికి కూడా పూర్తి చేయలేదని, రెండు లక్షల పైన రుణం ఉన్న రైతులు మిగతా డబ్బులు బ్యాంకులకు చెల్లించారు. రుణమాఫీ అవుతుందనుకుంటే రైతులు మళ్లీ అప్పుల పాలయ్యారన్నారు. రైతు భరోసా 15వేలు ఇస్తామని 12వేలకు తగ్గించారు. వాయిదాలతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. పెట్టుబడి సాయానికి కోతలు పెట్టారు. నేటికి రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమకాలేదన్నారు. రాజ్యాంగం అమలైన రోజు హామీలు అమలు చేస్తామని మాట తప్పి పవిత్రమైన రాజ్యాంగాన్ని జనవరి 26ను అపవిత్రం చేశారన్నారు. ఎకరాకు 500 బోనస్ బోగస్‌గా మరిందని పంటకు క్వింటాలుకు 500 బోసన్ ఇస్తామని ప్రకటించి కేవలం సన్న వడ్లకే ఇస్తామని మాట మార్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 86,40,000 క్వింటాళ్ల ధాన్యానికి సంబంధించిన 432 కోట్ల రూపాయల బోసన్ చెల్లింపులు పెడింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కాక రైతులు అధికారుల చుట్టూ



తిరుగుతున్నారని, రెండో పంటకు సిద్దం కావాల్సిన రైతులు బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వ అధికారుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ప్రైవేట్ మార్కెట్‌లో 3వేల రూపాయల వరకు ధర ఉన్నా బోనస్ కోసం రైతులు ప్రభుత్వాన్ని నమ్మి ధాన్యాన్ని విక్రయించారు. ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ జమచేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. కేసిఆర్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారని సమయానికి పెట్టుబడి కరెంట్ నీళ్లతో వ్యవసాయం పండగైంన్నారు. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం దండగలా మారిందన్నారు. కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయాలతో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు వెంటనే బోనస్ డబ్బులు చెల్లించాలని, రెండు లక్షల రుణమాఫీ ఎకరానికి 15వేల రూపాయల రైతు భరోసా, అన్ని పంటలకు బోనస్ , కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందే ఈ హామీలను పూర్తి చేసి గ్రామాల్లోకి రావాలి. లేదంటే ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న బోసస్ డబ్బులను విడుదల చేయాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు.

# కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

పట్టణంలోని మాదన్నపేట గ్రామంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీమ్ విగ్రహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ పూర్వం ఆదివాసులు గ్రామాలకు దూరంగా ఆటవీ ప్రాంతంలో గూడాలలో నివాసం ఉంటూ అడవిలో దొరికే పండ్లు ఫలాలు తింటూ జీవనం గడిపే వాళ్లని అమరుడు కొమురం భీమ్ నాటి సమాజంలో పొరాడి జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో ఆదివాసీ గొండుల్లో చైతన్యం తీసుకొచ్చి తమ హక్కులకై పొరాడాడని కొనియాడారు. నియోజకవర్గంలో అర్హులైన ఆదివాసీ, గొండులందరికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు అభివృద్ధి సంక్షేమ ఫలాలు



అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆదివాసీ, గోండు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలి కావాలా...

**ఆహారంలో మార్పులు తప్పనిసరి..**

**-డైటిషియన్ అండ్ క్లినికల్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ బాలరాజు అంబటి**

*జనగామ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

ఆరోగ్యకరమైన జీవనశైలి కావాలంటే ఆహార పదార్థాల మార్పులు తప్పవని డైటిషియన్ అండ్ క్లినికల్ న్యూట్రిషనిస్ట్, డయాబెటిక్ ఎడ్యుకేటర్, హెల్త్‌సైకాలజిస్ట్ డాక్టర్ బాలరాజు అంబటి సూచిస్తున్నారు... బిజీ జీవితం, పని ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారం, చెడు జీవనశైలి ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. అధిక రక్తపోటుతో బాధపడుతున్న రోగులసంఖ్య నిరంతరం పెరుగుతోందని నిపుణులు అంటున్నారు. చెడు జీవనశైలి, అసమతుల్య ఆహారపు అలవాట్ల కారణంగా అధిక బిపి సమస్య వేగంగా పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో, అధికరక్తపోటు ఉన్నవారు మంచి జీవనశైలి, సరైన ఆహారాన్ని కలిగి ఉండాలి. ఆహారం పట్ల జాగ్రత్త వహించకపోతే, అదిఅనేక వ్యాధులకు కారణమవుతుందంటున్నారు. ఏదైనా నివారణను తీసుకునే ముందు వైద్యుడిని తప్పనిసరిగా సంప్రదించాలని ఆయన సూచించారు.

**- అధిక రక్తపోటు... నివారించాల్సిన ఆహారం..:**

అధికరక్తపోటు రోగులు పొరపాటున కూడా కొన్ని ఆహార పదార్థాలను తినకూడదని నిపుణులు అంటున్నారు. పొరపాటున తింటే, రక్తపోటు సమస్య పెరుగుతుంది. అధికరక్తపోటు రోగులు ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. మార్కెట్లో లభించే చిప్స్, నమ్కీన్, ప్యాక్ చేసిన స్నాక్స్ తినడంవల్ల అధిక రక్తపోటు ప్రమాదం పెరుగుతుంది. ఎందుకంటే వాటిలో అధిక మొత్తంలో సోడియం ఉంటుంది. సోడియం కారణంగా రక్తపోటు వేగంగా పెరుగుతుంది. కూల్డ్రింక్స్ అధిక రక్తపోటు రోగులు శీతల పానీయాలు, ఎనర్జీ డ్రింక్స్ తాగకూడదు.

**- అధిక ఉప్పు తీసుకోవడం...:**

అధిక రక్తపోటు ఉన్న రోగులు ఎక్కువ ఉప్పు తినకూడదు, ప్రమాదకరం. ఉప్పులో అధిక మొత్తంలో సోడియం ఉంటుంది. ఇది రక్తపోటును వేగంగా పెంచుతుంది. అందువల్ల రోగులు తగినంత ఉప్పు మాత్రమే తీసుకోవాలి. అధిక ఉప్పును నివారించాలి.

**- చక్కెర లేదా స్వీట్లు..:**

అధిక రక్తపోటు ఉన్నవారు స్వీట్లు తినకుండా ఉండాలి. స్వీట్లు చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. ఇది మీ బరువును పెంచుతుంది. గుండెపై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. అదేవిధంగా టీ, కాఫీలో కెఫిన్ పెద్ద మొత్తంలో ఉంటుంది. కెఫిన్ రక్తపోటును పెంచుతుంది. అందువల్ల, రోజుకు 2కప్పుల టీ లేదా 1కప్పు కాఫీ త్రాగండి. మీరు దీని కంటే ఎక్కువ తీసుకుంటే ప్రమాదం పెరుగుతుంది.

**- తీసుకోవాల్సిన ఆహారం.. :**

నేటి కాలంలో, చెడు జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల



కారణంగా, రక్తపోటు సమస్య వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా యువత బిపితో సహా అనేక సమస్యల బారిన పడుతున్నారు. ఎందుకంటే యువత జీవనశైలి పూర్తిగా క్షీణిస్తోంది. దీని కారణంగా, వారు ఈవ్యాధికి బలైపోతున్నారు. అటువంటి పరిస్థితిలో, రక్తపోటు రోగులు తమ రక్తపోటును అదుపులో ఉంచడానికి మంచి ఆహారం తీసుకోవాలి. అధిక బిపి రోగులు తాజాపండ్లు, ఆకుపచ్చ కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవాలి. అలాగే, తగినంత మొత్తంలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి.

**- పండ్లు, కూరగాయలు..:**

అధిక రక్తపోటు ఉన్నవారు తాజా పండ్లను తీసుకోవాలి. నారింజ, పుచ్చకాయ, అరటిపండ్లు, బొప్పాయి వంటి పండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అదే సమయంలో, పాలకూర, సలాడ్ వంటి ఆకుపచ్చ కూరగాయలు, బ్రోకలీ, క్యారెట్లు, బీన్స్ వంటి కూరగాయలలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అందువల్ల, ఈ రోగులు తాజాపండ్లు, ఆకుకూరలు, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి.

**- తీసుకోవాల్సిన తృణధాన్యాలు..:**

బిపి రోగులు తృణధాన్యాలు తినాలి. ఓట్స్, బ్రౌన్ రైస్, గింజలు, బఠానీలు, పప్పులు, ఇతర తృణధాన్యాలలో తగినంత మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది హృదయ సంబంధ సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**- నట్స్..:**

అధిక రక్తపోటు రోగులు కూడా వారి ఆహారంలో నట్స్‌ను చేర్చుకోవాలి. వాల్‌నట్స్, బాదం, అవిసె గింజలు మొదలైన వాటిలో ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఈ విత్తనాలలో లభించే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

## ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు..

**- 11మంది విద్యార్థుల గైర్హాజర్**

**- 452మంది విద్యార్థుల హాజరు**

*జనగామ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో ఏడవరోజు ఆదివారం స్పెల్ 2 ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈసందర్భంగా జరిగిన పరీక్షలో మొదటి, రెండవ సెషన్‌లలో భాగంగా మొత్తం 452మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ విభాగంలో 201విద్యార్థులకు గాను 4గురు విద్యార్థులు గైర్హాజరు కాగా, పరీక్షలకు 197మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 262మంది విద్యార్థులకు గాను 7గురు విద్యార్థులు గైరాజరు కాగా, 255మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండు సెషన్‌లలో కలిపి 463మంది విద్యార్థులకు గాను 11మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 452మందివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను (డీఐఈవో) జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.జితేందర్‌రెడ్డి జనగామలోన పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. అలాగే జిల్లా పరీక్ష నియంత్రణ అధికారులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్ స్టేషన్‌ఘన్‌పూర్ కరుణాపురం, జఫర్‌గడ్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ నర్మెట, జనగామలోని పలు ప్రాక్టికల్ సెంటర్స్‌ని ఆకస్మిక తనిఖీలు చేశారు.

## స్థానికసంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ గెలుపుఖాయం

*జనగామ రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని తెలుపుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ గెలుపు ఖాయమని జనగామ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ మండలం సిద్దంకి ఎల్లంల గ్రామలలో క్లస్టర్ ఇంచార్జిలు కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ పోకల జమున మాట్లాడుతూ ప్రతీకార్యకర్త మనపార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతీకార్యకర్త కృషి చేయాలని, బిఆర్ఎస్ జండా ఎగరవేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ బాల్దె కమలమ్మ, పానుగంటి ప్రవీణ్ రావుల ప్రశాంత్, మహమ్మద్ యాకుబ్ పాషా, చిగురు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## శివాలయం అభివృద్ధికి 70వేల విరాళం

*నర్మెట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

నర్మెట మండలకేంద్రంలో అతిపురాతన శివాలయం శిథిలావస్థకు చేరుకోగా గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తులతో కలిసి పునః నిర్మాణ





పనులు చేపట్టారు. కాగా, ఆలయ అభివృద్ధి కోసం దాతలు విరాళాలు అందజేశారు. గౌడ సంఘం రూ.20వేల16, బైరోజు భద్రమ్మ కీర్తిశేషులు జగన్నాథం దంపతులు రూ.15వేల16, నక్కలరాజు రన్విత రూ.5 016, చింతల కావ్య రవీందర్‌రెడ్డి రూ.5016, నన్నారపు వీణ సుధాకర్ రూ.5016, నిర్మల రత్నాకర్ రూ.5016. నవత భద్రయ్య రూ.5016, పండుగ పల్లవి మోహన్ రూ.5016, పద్మ కీర్తిశేషులు నరసింహారెడ్డి రూ.5016 లను ఆలయ చైర్మన్ గంగం నరసింహారెడ్డికి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగిటిఅంజయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, కల్లూరి గణేష్, గోరంతల సంపత్, కొండ బాలయ్య పాల్గొన్నారు.

## పెంబర్తి గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నిక ఏకగ్రీవం

*జనగామ రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

జనగామ మండలం పెంబర్తి గ్రామ కాంగ్రెస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంబాల రఘునాథ్, ఎంబరి హన్మంత్‌రావు, ఆత్మకూరుస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు జిల్లాపార్టీ నాయకుడు గోదల వంశీధర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షులు బండ్రు సిద్దులు, మహేందర్‌రెడ్డి, ఆంజనేయులు, రేపాలా కోటేశ్వరరావు, ఎంబరి హన్మంతరావు ఆత్మకూరి స్వామి, దేవరబోయిన బాలరాజు, అంబాల సంపత్, గొలుసుల దుర్గాచలం, ఎంటుక ఆంజనేయులు, ఆత్మకూరి బాలనరసయ్య, బుర్రి మహేందర్, మానెగాల్ల అబ్బులు, దేవరబోయిన ఆంజనేయులు తదితరులు పాల్గొనారు



## ఆలయం రంగులకు దాత వితరణ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం అభివృద్ధికి దాతలు



ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్ వల్దె సుజాత సారంగం దంపతుల కుమారుడు వల్దె రాకేష్ గుడికి రంగులు వేయించేందుకు 10వేల రూపాయలు ఆలయ పూజారి శివకృష్ణమాచార్యులకు అందించారు. ఇలానే దాతలు మరికొంత మంది ముందుకు వచ్చి సహకరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల అనిల్ తదితరులు ఉన్నారు.

## చెన్నారావుపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.



పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో చదివిన నాటి విద్యార్థులంతా ఒక వేదికపై కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాలలో చదివిన నాటి రోజులను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే చదువు నేర్పిన గురువులు అయినటువంటి రిటైర్డ్ హెచ్ఎం లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు జనార్ధన్, శౌరీ, అసంతీనా, సత్యనారాయణ, వేమ ఉపాధ్యాయురాలు హేమలతలను ఆత్మీయంగా పలకరించి వారికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు రాంప్రసాద్, నదీమ్, రఫి, కల్పన, స్రవంతి, రమేష్, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోయిన ఎడ్లను యజమానికి అప్పగింత

నల్లబెల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

పోయిన ఎడ్లను తిరిగి ఆ యజమానికి అప్పచెప్పిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. నల్లబెల్లి గ్రామ శివారులో పిండి రవికి చెందిన 120000 విలువ చేసే ఒక జత ఎద్దులను తన ఇంటి వద్ద కట్టేయగా ఎవరో గుర్తు గెలియని దొంగలు ఎత్తుకెళ్లారని 100కు కాల్ చేయగా వెంటనే నైట్ బ్లూకోర్ట్ డ్యూటిలో ఉన్న వినయ్ హెచ్‌జీ అశోక్, పీసీ వేణు, పీసీ రాకేష్‌లు ఎస్ఐ గోవర్ధన్ ఆదేశాల ప్రకారం రెండు టీములుగా ఏర్పడి చుట్టు పక్కల గ్రామాలలో వెతకగా కొండాయిల్‌పల్లి గ్రామంలో రెండు ఎండ్లు కనపడగా అవి ఇంటి నుండి తాళ్లు తెంపుకొని వెళ్లినవిగా గుర్తించి యజమాని రవికి అప్పగించారు, రైతులు తమ పశువులను జాగ్రత్తగా కట్టివేసుకోవాలన్నారు.



## నాచినపల్లి జడ్జిహెచ్ఎస్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

1998-99వ సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల వేడుకలను ఆదివారం దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ ప్రభాకర్ అధ్యక్షతన పూర్వ విద్యార్థులు పాఠశాలలో



సమావేశమై నాడు విద్యా బుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి గురువుల పట్ల వారికున్న భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా గురువులు నాడు నేర్పిన క్రమశిక్షణతో కూడిన విద్యతో వారి వారి రంగాలలో ఉన్నత శిఖాలలో స్థిరపడ్డ విధానాన్ని భవిష్యత్తు తరాలు తెలుసుకునే విధంగా వారి అనుభవాలను పంచుకున్నారు. అనంతరం జ్ఞాపికలను గుర్తుగా గురువుల చేతుల మీదుగా అందుకున్నారు. చిన్లపిల్లల వలె ఆడి పాడి సంబరాలు జరుపుకున్నారు. పాతిక సంవత్సరాలకు అందరు ఒక్కచోట కలుపుకొని వారి చిన్న నాటి చిలిపి పనులను పాఠశాల ఆవరణంలో గుర్తు చేసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో నాటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రమేష్ బాబు, సారంగపాణి, సదానందం, వెంకటరెడ్డి, విజయ్‌కుమార్, దేవకర్ణ, శ్రీదేవి, సుమతి, సంధ్యారాణి, 1999 విద్యా కమిటీ చైర్మన్ జనార్ధన్, 1998-99 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, రవీందర్, కొమ్మెర రాజు, బండారి శివ, పెండం రాజేందర్, ముల్క రమేష్‌లు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరస్వామి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో చేపట్టిన కంఠమహేశ్వరస్వామి వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. స్థానిక లింగగిరి, అమీనాబాద్ గీతపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వరస్వామి-పురమాంబ దేవి ద్వితీయ కళ్యాణ వేడుకలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం గౌడ కులస్తులు ఇంటింట జలబెందెలతో ఆలయం వద్దకు తరలివచ్చారు. గుడివద్ద గణపతి పూజ, హోమం, కళశ ప్రతిష్ట చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కంఠమహేశ్వరస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుకుంటూ భక్తిభావాన్ని పెంచుకోవాలన్నారు. ఆలయాల అభివృద్ధికి, గీతకార్మికుల సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ వేడుకలకు గౌడ కులస్తుల కుటుంబాలు, బందువులు తరలిరావడంతో లింగగిరి క్రాస్‌రోడ్డు ప్రాంతం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల కుల పెద్దలు, పులి రమేష్, అంబాల శ్రీనుతో పాటు బూడిది వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల చిన్న వెంకన్న, సోమయ్య, చిన్న బాలరాజు, సప్పిడి సాగర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, పాల్గొన్నారు.





# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## గబ్బిలాలమడుగు మినీ జాతరకు ఏర్పాట్లు

గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలంలోని ఏపూరు శివారులోని గబ్బిలాలమడుగు శ్రీసమ్మక్క, సారాలమ్మ మినీజాతరకు ఏర్పాట్లు పూర్తి చేసారు. ఏపూరు శివారులోని



పాకాల వాగు ఒడ్డున గత కొన్నేళ్లుగా గబ్బిలాలమడుగు జాతర కొనసాగుతున్నది. పెద్ద మేడారం జాతరకు అనుగుణంగా ఇక్కడ కూడా రెండేళ్లకొకసారి ప్రధాన జాతర, ప్రతి యేటా మినీ జాతర నిర్వహిస్తుంటారు. కాగా ఈసారి కూడా ఈనెల 12 నుండి 14 వరకు మినీ జాతర నిర్వహణకు జాతర కమిటి, పూజారుల కమిటి ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేసారు. వనదేవతల గద్దెలకు రంగులు వేసి అందంగా అలంకరించారు. జాతరలో భాగంగా 12న పసుపు కుంకుమల మార్పిడి, 13న గుడిమెలుగుడు వేడుక, 14న వనదేవతల సర్వదర్శనం, మొక్కుల చెల్లింపు, బోనాల సమర్పణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు జాతరకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ ఎంపిటిసి సభ్యుడు మృతి

గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలంలోని తీగలవేణి మాజీ ఎంపిటిసి సభ్యుడు ధారావత్ కీర్యానాయక్ ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. తీగలవేణి మండల ప్రాదేశిక నియోజకవర్గ స్థానం నుండి 2013 నుండి 2018 వరకు ఆయన ఎంపిటిసి సభ్యుడిగా కొనసాగారు. కాగా ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేసారు. మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు వేరువేరుగా కీర్యానాయక్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.



# అవినీతికి కేర్ ఆఫ్ అడ్రస్ టీబీజీకేఎస్ యూనియన్

## చందా పంచుకొని జైలు కెళ్లిన చరిత్ర మిర్యాల రాజిరెడ్డిది

## రాజీనామా చేసి చేతులు ఎత్తేసిన ఘనుడు

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



కార్మిక పక్షపాతి బి.జనక్ ప్రసాద్ గారి గురించి టీబీజీకేఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడటం సిగ్గు చేటనీ ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 ఏళ్ళు పదేళ్లు అధికారంలో ఉండి సింగరేణిలో అన్ని పదవులు అనుభవించి ప్రభుత్వం పోయిన 24 గంటల్లోనే రాజీనామా చేసిన నాయకులు కార్మిక పక్షపాతి కార్మికుల పక్షాన నిరంతరం కొట్లాడే వ్యక్తి 40 ఏళ్లు కార్మిక రంగంలో పనిచేస్తున్న జనక్ ప్రసాద్ గురించి మాట్లాడటం సిగ్గుచేటని , రాబోయే యూనియన్ ఎలక్షన్ లో గెలుపు తథ్యం అన్న రాజిరెడ్డి గత ఎన్నికల్లో మీకు ఎన్ని ఓట్లు పోల్ అయ్యాయో కార్మికులు ఎలా బొంద పెట్టారు , మీ యూనియన్ నాయకుల వల్ల కోల్ బెల్ట్ లో టిఆర్ఎస్ ఒక్క సీటైన గెలిచిందా చెప్పాలని అన్నారు. కార్మికుల హక్కుల కోసం వేజ్ బోర్డు పెంపు కోసం జైలుకెళ్ళిన ఘనత జనక్ ప్రసాద్ గారిది అయితే , కార్మికుల జీతం తోటి సభ్యత్వం వసూలు చేసి పంచుకునే క్రమంలో గొడవలై జైలుకెళ్ళిన ఘనత రాజిరెడ్డిదని, శ్రీరాంపూర్ బహిరంగ సభలో పదివేల కోటర్లు కట్టిస్తానని చెప్పిన కేసీఆర్ ఎన్ని క్వార్టర్స్ కట్టించారో చెప్పాలనీ అన్నాను. మొన్నటిదాకా టిఆర్ఎస్ , టీబీజీకేఎస్ లో అనేక పదవులు అనుభవించిన మీరు పార్టీ ఓడిపోగానే 24 గంటలు తిరగకుండా యూనియన్ ని కష్టకాలంలో వదిలేసి చేతులు దులుపుకున్న నాయకులు మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియుసి జాయిన్ అవ్వడానికి ప్రయత్నం చేసిన మాట నిజం కాదా అని, అధికారంలో లేకున్నా కార్మికుల పక్షాన కొట్లాడిన ఘనత ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ గారిదని వారి పోరాట పటిమ గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి తెలంగాణ రాష్ట్ర కనీస వేతన మండలి చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించిందని, మీకు మీ ప్రభుత్వం ఏమి చేయకపోగా సొంత పార్టీ నేతలే రాజిరెడ్డికి యూనియన్కి ఎలాంటి సంబంధం లేదని పత్రికా ముఖంగా చెప్పారని గుర్తు చేశారు . మిర్యాల రాజు రెడ్డికి జనక్ ప్రసాద్ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ తి. రఘుపతి రెడ్డి , డిప్యూటీ జనరల్ సెక్రటరీ రత్నం సమ్మిరెడ్డి, సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగారావు, నాయకులు ఎం. సమ్మిరెడ్డి, మండల శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరీ రాయమల్లు , సాంబయ్య, కేటీకే6 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ చిరుత లక్ష్మీనారాయణ , తిరుపతి , రవీందర్, ఎల్లయ్య, దిలీప్, కొమురయ్య మధిర తదితరులు పాల్గొన్నారు..

# జయశంకర్ వార్త

## నేటి ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

నేడు సోమవారం జరుగనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, అలాగే జిల్లా యంత్రాంగం ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణి తాత్కలిక రద్దును ప్రజలు గమనించాలని ఆయన సూచించారు.

## అప్ అవినీతి కి రోజులు చెల్లాయి

### డిల్లి ప్రజలు బిజెపి కి పట్టం కట్టడం హర్షణీయం

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగధీశ్వర్

*భూపాలపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



రాజధాని బీజేపీ డిల్లీ ఎన్నికల్లో విజయం సాధించి నందుకు గాను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణ కేంద్రం లో బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగదధీశ్వర్ హాజరై బీజేపీ నాయకుల, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డిల్లీ ప్రజలు అప్ తో విసుకు చెంది,అప్ చేసినటువంటి అవినీతి అక్రమాల ను ఓటు తో బుద్ధి చెప్పారని అన్నారు. డిల్లీ ప్రజలు రానున్న రోజుల్లో అద్భుతమైన పరిపాలనను చూస్తారని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నటు వంటి పథకాలకు ప్రజలు మంచి స్వాగతం పలుకుతున్నట్లు పేర్కొన్నారు. దీనికి డిల్లీ ఎన్నికలే సాక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దొంగల రాజేందర్, దుప్పటి భద్రయ్య, కంబాల రాజయ్య, ఉనుకొండ రామక్రిష్ణ, తాటికంటి రవికుమార్, నాంపల్లి కుమార్, ఉరటి మునేందర్, మాచనవెన రవీందర్ , శ్రీనివాస్ రెడ్డి, కీర్తి రాజమోళి, పొన్నాల కొమురయ్య, తుమ్మేటి రాంరెడ్డి, జోరు కృష్ణా, కోరే సుధాకర్, జోగుల కుమార్, మనోహర్ రెడ్డి, మొండయ్య, బీజేవైఎం నాయకులు ఓరుగంటి భగవాన్, వేముల రంజిత్, బి ఎం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బా అని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ అక్రమాలతోనే అధికారం కోల్పోయింది

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



టిఆర్ఎస్, టీబీజీకేఎస్ చేసిన అక్రమాల మూలంగా కోల్ బెల్ట్ ప్రాంతంలో ఒక్క అసెంబ్లీ సీటు కూడా రాలేదని సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం భూపాలపల్లి లో విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 10 ఏళ్లు అధికారంలో ఉండి సింగరేణిలో టీబీజీకేఎస్ నాయకులు అనేక క్రమాలకు పాల్పడి నందున అసెంబ్లీ ఎన్నికల్లో కార్మిక వర్గం వారికి తగిన గుణపాఠం చెప్పారన్నారు. కార్మిక వర్గం కు ఎంతో మేలు చేశామని చెప్తున్నా మిర్యాల రాజిరెడ్డి పది ఏళ్ల అధికారంలో ఉండి గౌరవ అధ్యక్షురాలు కవిత అన్ని పదవులు అనుభవించి ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయితే బయటకు వచ్చి ఒక్క స్టేట్మెంట్ అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భూపాలపల్లి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా కూటమి ఏర్పాటు చేసి తిరిగింది రాజిరెడ్డి కాదా మాట ఇచ్చి తప్పించుకున్న టీబీజీకేఎస్ నాయకులు ఖబర్దార్ అని అన్నారు. మా నాయకుడు కార్మికుల పక్షపాతి జనక్ ప్రసాద్ కార్మిక సమస్యలు పరిష్కరించే ఏకైక నాయకుడు అని అన్నారు. కార్మిక నాయకుడు జనక్ ప్రసాద్ ను విమర్శించే హక్కు టీబీజీకేస్ నాయకులు లేదని అన్నారు.

## కోటగుళ్లలో సండే సందడి

### వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన విద్యార్థులు

### ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన పర్యాటకుల తాకిడి

*గణపురం ఫిబ్రవరి 09 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం వివిధ జిల్లాల నుండి పాఠశాల విద్యార్థులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. సెలవు దినం కావడంతో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు బస్సులు వ్యాన్ల లో కోటగుళ్ళకు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఆలయ చరిత్రను శిల్పసంపద విశిష్టతను తమ విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మంగపేట ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ఎంఈఓ పి.మేనక ఉపాధ్యాయులు క్రాంతి ,వెంకటేశ్వర్లు ,సతీష్, నాగేందర్, చందు, సునీత, ప్రవీణ అనసూర్య బృందం వారి విద్యార్థులతో కలిసి కోట గుళ్ళ నుసందర్శించారు.

## చిట్యాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా సురేష్ బాబు

*చిట్యాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ;*



బి ఆర్ ఎస్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గా మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్ బాబును నియమించారు. ఈ మేరకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. బి ఆర్ ఎస్ పార్టీ కోసం తాను చేసిన సేవలను గుర్తించి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ లకు సురేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ దామెర రాజు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బిక్షాటన చేస్తున్న బాలలు

### అదుపులోకి తీసుకున్న ఐసిడిఎస్ సిబ్బంది

*భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:*



భూపాలపల్లి పట్టణంలో సిల్వర్ రంగు శరీరంకు పోసుకొని భిక్షాటన చేస్తున్న బాలలను ఐసిడిఎస్ సిబ్బంది ఆదివారం అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు బాలలు భూపాలపల్లి పట్టణంలోని ప్రధాన రహదారి వెంట సిల్వర్ రంగు ఒంటికి పూసుకొని షాపుల వెంట, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద భిక్షాటన చేస్తున్నారు విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. పిల్లలచే బిక్షాటన చేయిస్తే తల్లిదండ్రులను జైలుకు పంపిస్తామని మరోసారి పిల్లలు రోడ్లపై కనిపించవద్దని హెచ్చరించారు.

## కృషి వికాస్ యూత్ నూతన అధ్యక్షునిగా చాంద్ పాషా

*రేగొండ, జనవరి 9 ప్రభాతవార్త :*



కృషి వికాస్ యూత్ నూతన అధ్యక్షునిగా మహమ్మద్ చాంద్ పాషా ఏకగ్రీవంగా నియమితులైనట్లు మాజీ అధ్యక్షులు తక్కలపల్లి క్రాంతి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో కృషి వికాస్ యూత్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని నియమించుకున్నారు. అధ్యక్షులుగా చాంద్ పాషా, ఉపాధ్యక్షులుగా భాస్కర్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ యూసుఫ్, కోశాధికారిగా మహమ్మద్ అక్బర్, సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ ఇమ్రాన్, గౌరవ సభ్యులుగా ఉజాని గోపాల్, కత్తి సురేష్ నియమితులైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అధ్యక్షులు మహమ్మద్ చాంద్ పాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా నియమించినందుకు యూత్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. యూత్ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# గిరిజనులకు న్యాయం చేయని కలెక్టర్‌ను బదిలీ చేయాలి

**-జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు**

**హుస్సేన్‌నాయక్‌కు వినతి**

మహబూబాబాద్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరించలేని జిల్లా కలెక్టర్‌ను బదిలీ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్‌ను కోరారు. ఆదివారం సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా అతిపెద్ద గిరిజన జిల్లా అని జిల్లాలో ఉన్న బడుగు బలహీన వర్గాలు ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ కులాలకు చెందిన ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ పూర్తిగా విఫలం అయ్యారన్నారు. గిరిజన జిల్లాలో ప్రజలకు, యువకులకు ఆరద్యంగా నిలువాల్సిన కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ చేయలేకపోతున్నారని ఏ ఒక్క ఫైల్స్ ముందకు కదలడంలేదని ఆరోపించారు. జిల్లాలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవున్నా కనీసం పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లాలో భూకబ్జాదారులు అక్రమ నిర్మాణాలు , లేఅవుట్‌లు చేపడుతున్నా పట్టించుకవోడం లేదని, ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టా పాస్‌పుస్తకాల విషయంలో అవకతవకలు జరిగినా సమస్యను పరిష్కరించడంలో విఫలం అయ్యారన్నారు. జిల్లాలోని గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో అవాంచనీయ సంఘటనలు జరుగుతున్నా ఉద్యోగులపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నా ఫిజులు నియంత్రించడంలో విఫలం చెందారన్నారు. నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో ఔట్‌సోర్సింగ్ విధానంలో 70కి పైగా ఉద్యోగాలు సంవత్సరం కావోస్తున్నా భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. చెరువులను, చెరువు శిఖం భూములు కబ్జాకోరల్లో చిక్కుకున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కబ్జాదారుల వివరాలను ఆధారాలతో కలెక్టర్‌కు వివరించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో కిందిస్థాయి ఉద్యోగులు సమయ పాలన పాటించకుండా వ్యవహరిస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే గ్రీవెన్స్‌కు ఎంతో దూరం నుండి ప్రజలు ఆశతో వచ్చి సమస్య విన్నవించుకుంటే ఏ ఒక్క ధరఖాస్తు కూడా పరిష్కరించబడడం లేదన్నారు. ఆయన వెంట సంఘం పట్టణ అధ్యక్షులు ధరావత్ హతిరాంనాయక్, వీరన్న, శంకర్, చంద్రు, దేనియా, చందు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## రాములవారి తలంబ్రాల వడ్ల ఊరేగింపు

బయ్యారం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



భద్రాద్రి రామునికి ప్రతి ఏటా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలు తయారుచేయుటకు శ్రీరామభక్తులు సర్వసన్నదమై భక్తిశ్రద్ధలతో తలంబ్రాలను తయారుచేస్తారు. దానిలో భాగంగా మండలకేంద్రంలోని శ్రీ రామచంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాజమండ్రి ఉండి భద్రాద్రి రామునికి ప్రత్యేక నిర్వహణలో సాగు వడ్లను తీసుకొచ్చి భక్తిశ్రద్ధలతో తలంబ్రాలను ప్రతి యెటా తయారు చేయడం జరుగుతుందని రామాలయ అర్చకులు సుదర్శన చార్యులు ఆదివారం తెలిపారు. వడ్లను గోటితో వలిచి తలంబ్రాలను శుద్ధకరణతో శ్రీరామ, జయరామ, నామ స్మరణ జపం చేస్తూ తయారు చేయాలని రామ భక్తులను కోరారు. ఈ కా ర్యక్రమంలో ఆలయ అర్చక కమిటీ సభ్యులు పెద్దినేని వెంకటేశ్వరరావు దంపతులు, కృష్ణారెడ్డి, కోల్లా వెంకటేశ్వర రావు, సత్తిబాబు, తిరుపతి, వైఎస్ దంపతులు, కొల్లా బోస్, చందా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కంఠమహేశ్వరస్వామి వేడుకలు

**-పాల్గొన్న ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

మరిపెడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో ఆదివారం గౌడ కులస్థులు శ్రీ కంఠమహేశ్వర స్వామి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయమే కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని స్వామివారికి నైవేద్యం సమర్పించి టెంకాయలు కొట్టి పొట్టేలును బలిచ్చారు. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రునాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగందర్‌రెడ్డి, తాజుద్దిన్, రవీందర్‌రెడ్డి, రాంలాల్, అంబరీష, శ్రీపాల్‌రెడ్డి, నర్సింహరెడ్డి, రవి, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

బయ్యారం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలో ఫిబ్రవరి 15న జరిగే సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహణ కమిటీ నాయకులు ఆదివారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు ఆంగోతు శ్రీకాంత్, బానోత్ రాము, జర్పుల శ్రీను, ధరావత్ నాగు, భూక్య రవి, ఆంగోతు ఏసు, బానోత్ గోపాల్, అజ్మీర కోటేశ్వరరావు, బానోత్ రవీందర్, రాంబాబు, రాజేందర్, లక్ష్మణ్, రాజేష్, సునిల్, రమేష్, దేవోజి, రూప్లా, వీరన్న, బావ్‌సింగ్, నాగరాజు, చంటి పాల్గొన్నారు.



## కట్టమైసమ్మ తల్లి ఆలయాన్ని ప్రజల సహకారంతో నిర్మించుకుందాం

**-సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి**

బయ్యారం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



మండలంలోని బయ్యారం పెద్దచెరువు కట్టపై గత కార్తికమాసంలో కొంతమంది వ్యక్తులు గుప్తనిధుల కోసం కోట మైసమ్మ విగ్రహాన్ని ద్వంసం చేయడం బాధాకరమని నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రజల సహకారంతో పునర్నిర్మించుకుందామని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కట్టమైసమ్మ విగ్రహ పరిసర ప్రాంతాలను రైతులు, నాయకులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని పునర్నిర్మించుటకు ఎమ్మెల్యే, మండల ప్రజల సహకారం తీసుకొని పెద్దచెరువు కట్టపై కట్టమైసమ్మ గుడికి పూర్వ వైభవం తెచ్చేలా గుడిని నిర్మించుకొని ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు, కట్టమైసమ్మ భక్తులు, పురోహితులు పాల్గొన్నారు.

## బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటాం

**-డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామంచంద్రునాయక్**


మరిపెడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



మృతు రాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని డోర్నకల్ నియోజకవ్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని తానంచెర్ల శివారు సపావత్ తండాలో మహబూబాబాద్ జిల్లా సీరోలు ఏకలవ్య పాఠశాలలో నృత్యం చేస్తూ ఇటీవల మృతిచెందిన సపావత్ రోజా కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు అధైర్యపడొద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట పెండ్లి రఘువీరారెడ్డి, యుగంధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తాజుద్దిన్, నర్సింహరెడ్డి, శ్రీపాల్‌రెడ్డిలు ఉన్నారు.

## బాలికలు చదువులో రాణించాలి

మరిపెడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



బాలికలు చదువులో రాణించాలని ముస్లిం మత్తపెద్దలు మౌలానా అమ్మర్ అబిద్‌లు అన్నారు. ఆదివారం మదర్సా యే ఇస్లామియా రౌజాతుల్ బనాత్ బాలికల అరబ్బి పాఠశాలలో దీని ఇల్మ్ పట్ల ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ దీన్ ఇల్మ్ ప్రాముఖ్యతను వివరించారు. మదర్స ప్రిన్సిపల్ మౌలానా సాదిక్ పాషా విద్యార్థుల విద్యభ్యాసం, నడవడిక, వారి ప్రవర్తన, మదర్స గురించి వివరించారు. మదర్సా వైస్ ప్రిన్సిపల్ హాఫీజ్ సాజిద్ ఖురాన్ పూర్తిచేసిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. సదర్ సయ్యద్ సర్వర్ మత పెద్దలకు షీల్డ్‌లు బహుకరించారు. వివిధ గ్రామాల నుండి ముస్లిం మతపెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముస్లిం పుర ప్రముఖులు, సీతారాంపురం, హౌసింగ్‌బోర్డు మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

మహబూబాబాద్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:

నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విదుల్లో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు ప్రజలు గమనించి ధరఖాస్తులతో కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

# గార్లలో మణుగూరు ఎక్స్‌ప్రెస్ నిలుపుదలను యదావిధిగా కొనసాగించాలి

గార్ల, ఫిబ్రవరి9 (ప్రభాతవార్త):

గతరెండు సంవత్సరాలుగా గార్ల రైల్వేస్టేషన్‌లో నిలుపుదల చేస్తు వస్తున్న మణుగూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును యదావిధిగా నిలుపుదలను కొనసాగించాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్బంగా గార్ల రైల్వేస్టేషన్‌లో మణుగూరు ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదలను యదావిధిగా కొనసాగించడానికి తమవంతు కృషి చేయాలని వినతిపత్రం అందించి కోరారు. నిత్యం గార్లరైల్వేస్టేషన్ నుండి వ్యాపారస్థులు, ప్రజలు, విద్యార్థులు కళాశాలలకు సికింద్రాబాద్, వరంగల్, పట్టణాలకు, ఇటు మణుగూరు, భద్రాచలం కొత్తగూడెం పట్టణాలకు మండల ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తున్నారని, ప్రస్తుతం నిలుపుదల చేయకుండా చేయడం



వలన ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురి కావల్సి వస్తుందని, ప్రత్యామ్నాయంగా ప్రయాణ సదుపాయాలు లేవని సూచించారు. నిలుపుదలను యదావిధిగా కొనసాగించడానికి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి నిలుపుదలకు కృషి చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ, మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, నాయకులు బుడిగ మురళి, తదితరులున్నారు.

## ప్రజాపోరాటాలతోనే హామీలు నెరవేర్చుకోవాలి

గార్ల, ఫిబ్రవరి9 (ప్రభాతవార్త):



రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవడానికి ప్రజాపోరాటాలే శరణ్యమార్గమని న్యూడెమక్రసీ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, గుగులోత్ సక్రు అన్నారు. ఛలో హైదరాబాద్ ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతు మండల పరిధి చిన్నకిష్టాపురం, ఇందిరానగర్, తదితర గ్రామాలలో పార్టి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్‌పార్టి రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ప్రజలకు ఆచరణకు సాధ్యంకాని హామీలు ఇచ్చిన అధికారంలోకి వచ్చారని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మభ్యపెడుతు కాలయాపన చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌పార్టి అధికారంలోకి వచ్చి యేడాది దాటినా ఇచ్చిహామీలు నెరవేర్చలేదని, ఇప్పటికైనా ఇచ్చిన మాటతప్పకుండా హామీలను అమలు చేయాలని లేనియెడలా ప్రజల ఆగ్రహానికి గురికావల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ హామీలు నెరవేర్చడానికి ఈనెల20న హైదరాబాద్‌లో తలపెట్టనున్న ఆందోళన కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పివైఎల్ రాష్ట్రకార్యదర్శి బోనగిరి మధు, ఎన్డి నాయకులు వెంకటేశ్వర్లు, రాధ, అనసూయ, భారతి, యాకన్న, మంగు, సెట్రాం, వీరు, బాలు, శ్రీను, అచ్చమ్మ, తదితరులున్నారు.

## నేడు కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో మహారుద్రాభిషేకం

గార్ల, ఫిబ్రవరి9 (ప్రభాతవార్త):

మండల పరిధి రాజ్యతండా(చాంప్లతండా) గ్రామంలో గంగమ్మ వరంతో స్వయంభూగా వెలసిన శ్రీశ్రీశ్రీఅన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశర స్వామి ఆలయంలో సోమవారం అన్నపూర్ణ కాశీవిశ్వేర స్వామికి మహారుద్రాభిషేకం భక్తిశ్రద్దలతో నిర్వహించబడునని ఆలయపూజారి డి.శ్రీనుస్వామి ఆదివారం తెలిపారు. ఆలయ నిర్మాణం ప్రాణప్రతిష్ట జరిగి 4వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్బంగా ఆలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేడు సోమ వారం పునర్వసు నక్షత్రం రావడం విశేషమని, తెల్లవారు జాము గం.5.09లకు రామయణం రామాచార్యుల అర్చక బృందంచే స్వామి వారికి నిర్వహించే మహా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తీం ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు ప్రాప్తులు కాగలరని ఆయన కోరారు.

## డీజీఎం(పర్సనల్) రమేష్‌ను కలిసిన టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌ను ఆదివారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బ్రాంచి నాయకులు కలిశారు. ఇటీవల ఏరియా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న సందర్భంగా డీజీఎం(పర్సనల్) రమేష్‌ను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. బ్రాంచి నాయకులు బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, వెంకటేష్, మురళీకృష్ణ, రమేష్, సుధాకర్, నాగరాజు, తదితరులున్నారు.

## కోటగుళ్ల శివరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ

### ఆలయ పోషకులకు కళ్యాణ పత్రిక అందజేత

గణపురం ఫిబ్రవరి 09 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు ఆదివారం అంకురార్పణ జరిగింది. గత 13 సంవత్సరాలుగా ఆలయ పోషకులుగా శివరాత్రి మహోత్సవాలను నిర్వహిస్తున్న పరకాల వాస్తవ్యులు లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలిత దేవి, భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులకు ఆదివారం ఆలయ అర్చకులు బూరుగుపల్లి మఠం గంగాధర్, జూలపల్లి మఠం నాగరాజు ఆవునూరి మఠం శివ కుమార్ లు, కోటగుళ్ళు ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణ పత్రికను అందజేశారు. ప్రతి సంవత్సరం శివరాత్రి మహోత్సవాలకు ముందు కళ్యాణ పత్రికను డాక్టర్ దంపతులకు అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో బిసి,ఎస్సిలకు న్యాయం

### దేశంలోనే మొదటగా వర్గీకరణకు కట్టుబడిన రాష్ట్రం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ, జనవరి 9 (ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం లోనే బీసీ కులగనన, ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అన్నారు. ఆదివారం రేగొండ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన బీసీ కుల గనన,ఎస్సీ వర్గీకరణ పై అవగాహన ర్యాలీ సదస్సుకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటానికి కాంగ్రెస్ తోనే న్యాయం జరిగిందని అన్నారు. బీసీ కులగనన, ఎస్సీ వర్గీకరణ అమలు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటన నిలబెట్టుకున్నారని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజుల్ల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కూడలి నుండి పెద్ద బస్టాండు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఏ సి ఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావ్, ఎన్ ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు పున్నం రవి, లింగంపల్లి రామారావు, పట్టెమ్ శంకర్, బొజ్జం రవి, మైస బిక్షపతి, మేకల బిక్షపతి, నడిపెల్లి వెంకట్రావు, నిమ్మల విజేందర్, నీరటి భద్రయ్య, గైకోట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## క్రీడల ముగింపు

చిన్నగూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపల్లి మంచ్యతండా గ్రామస్థుల ఆత్మీయ ఉద్యోగుల సమ్మేళనం, సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా తండాలో నిర్వహించిన క్రీడలు ఆదివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆత్మీయ ఉద్యోగుల సమ్మేళనం ప్రారంభోత్సవంలో అడిషనల్ డైరెక్టర్ ఐ అండ్ పిఆర్ జగన్‌నాయక్, మాజీఎంపి మాలోతు కవిత, గురుకులం సెక్రటరీ వెంకన్న, ఆర్డీవో వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అదందజేశారు.

## మోదీపై నమ్మకం..బీజేపీకీ పట్టం

నర్సింహులపేట,ప్రభాతవార్త

అవినీతి అబద్దాలకు ఢిల్లీ ప్రజలు గుణపాఠం చెప్పారని భాజపా డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా సంగీత అన్నారు.ఆదివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవినీతిని మట్టు పెడతామని అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని,కేజ్రీవాల్ ని ఢిల్లీ ప్రజలు నమ్మరని అన్నారు.ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ తో సహా ఆ పార్టీ ముఖ్య నాయకుల్ని ఓడించి,ప్రజాధనాన్ని దోచుకునే వారిని క్షమించబోమని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని చెప్పుకొచ్చారు.బిజెపికి పట్టం కట్టి దేశ రాజధానిని ఒక వికసిత్ ఢిల్లీగా తీర్చిదిద్దడానికి బాటలు వేసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు.ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధించడం,నరేంద్ర మోదీ పట్ల ఆ ప్రజలకున్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.ఢిల్లీ ప్రజలకు,కార్యకర్తలకు బిజెపిని ఆదరించిన దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు తెలిపారు.

## అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే

నర్సింహులపేట,ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఆవుల వెంకన్న అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుమారులు మహేష్,నరేష్ లను ఓదార్చారు.కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,కాంగ్రెస్ నాయకులు పొన్నం శ్రీకాంత్ కదుదుల రామకృష్ణ చల్ల మధు వెన్నం రవీందర్ రెడ్డి చిర్ర సతీష్ గౌడ్, జైపాల్ రెడ్డి కాస యాకయ్య గౌని యాదగిరి జైపాల్ రెడ్డి చిర్ర సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూడెమక్రసి పార్టిలోకి పలు కుటుంబాలు చేరిక

గార్ల, ఫిబ్రవరి9 (ప్రభాతవార్త):



మండల పరిధి సత్యనారాయణ పురం పంచాయితీ మాజీ సర్పంచ్ బాదావత్ రాందాస్,తో పాటు పలు కుటుంబాలు న్యూడెమక్రసి పార్టిలోకి చేరారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, జి.సక్రు, పివైఎల్ రాష్ట్రకార్యదర్శి బోనగిరి మధు, సమక్షంలో పార్టిలో చేరిన మాజీ సర్పంచ్ రాందాస్,తో పాటు పలు కుటుంబాలకు పార్టి కండువాలను కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో నాయకులు, తదితరులున్నారు.

# దుమ్ముగూడెం జాతరకు తరలివచ్చిన జనప్రవాహం

**-శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర ఏడవ రోజు పోటెత్తిన భక్తులు**

**-అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న అశేష భక్తజనం**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెంలో జరుగుతున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా ఆదివారం భక్తులు పోటెత్తారు. దుమ్ముగూడెం గ్రామం భక్తజన సంద్రంతో మునిగింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన అమ్మవారి జాతర ఆదివారం ఏడవ రోజుకు చేరుకుంది. ఆదివారం సెలవు దినం అవ్వడం వలన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఉదయం అమ్మవారికి దుమ్ముగూడెం వాస్తవ్యుడు ప్రస్తుతం భద్రాచలంలో ఉంటున్న దల్లి ఆనందప్రభాకర్‌రెడ్డి, శివలీల దంపతులు వారి




కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీర పూలమాలలతో అమ్మవారికి అలంకరణ, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కులగుర్త సుందరి కృష్ణకిషోర్ కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీర, పూలమాలలతో మధ్యాహ్నం అలంకరణ కార్యక్రమం జరిగింది. సాయంత్రం అమ్మవారికి దుమ్ముగూడెం గ్రామానికి చెందిన నీలపు ఎరకయ్యరెడ్డి, సీతారావమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు, బాలసుబ్రహ్మణంరెడ్డి, ఉమారాణి ఇచ్చిన నూతన పట్టుచీర, పూలమాలలతో అమ్మవారికి అలంకరణ, పూజా కార్యక్రమా లను నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం దేవాలయం ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

**-అలరించిన పల్సర్‌బాక్ ఝాన్సీ డాన్స్ హంగామా**

జాతర మహోత్సవాలలోని సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాత్రి 8.30గంటలకు నిర్వహించిన శ్రీదేవి డ్రామా కంపెనీ ఫేమ్ విశాఖపట్నం కళాకారిణి పల్సర్‌బైక్ ఝాన్సీ మరియు రమేష్‌మాస్టర్ నిర్వహించిన డాన్స్ హంగామా ప్రేక్షకులను అలరించింది. సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి అనేకమంది ప్రేక్షకులు, కళాకారులు దుమ్ముగూడెం గ్రామం తరలి వచ్చి సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించారు.

# నాకు న్యాయం చేయండి ..!

**-వైరల్‌గా మారిన ఓ యువతి సెల్ఫీ వీడియో**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని యువ న్యాయవాది తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన యువతిని నేనే అని ఎట్టకేలకు సదరు యువతి ఆదివారం సాయంత్రం ఒక సెల్ఫీ వీడియోను విడుదల చేసింది. అందులో తనకు ఆయనతో పరిచయం ఎలా ఏర్పడింది, తనను పెళ్లి చేసుకుంటానని ఎలా మోసం చేసాడు, తదుపరిగా యువతి జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి జరిగిన విషయాన్ని వివరించినట్లుగా తెలిపింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం భద్రాచలం టౌన్ పోలీసులను సంప్రదించి జరిగిన విషయాన్ని తెలియ జేసానని, అనంతరం ఆ న్యాయవాదిని పోలీసులు స్టేషన్ కి పిలిపించి జరిగిన విషయం పై వివరణ కోరి ఇరువర్గాలు మాట్లాడుకొని విషయాన్ని సెటిల్ చేసుకోవాలని టౌన్ సీఐ తెలిపారని, పోలీసులు విషయాన్ని సెటిల్ చేసుకోమని చెప్పినప్పటికి తాను అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ముందేమో పెళ్లి చేసుకుంటానని చెప్పి, మొహం చాటేస్తూ నేను పెళ్లి చేసుకోను.. నీకు ఇష్టం వచ్చింది చేసుకో అని సదరు యువకుడు యువతితో తెగించి చెప్పాడని, అందుకే తాను కూడా విసిగి పోయి టౌన్ పోలీస్ స్టేషన్ లో తనపై ఫిర్యాదు చేసానని, అదే రోజు పోలీసులు కేసు నమోదు చేసారని, కాగా ఈ విషయాన్ని తెలుసుకున్న యువ న్యాయవాది పరారయ్యాడని, వీలైనంత త్వరగా పోలీసులు తనని పట్టుకొని తనకు న్యాయం చేయాలంటూ ఆ వీడియోలో తన బాధను, ఆవేదనను వెళ్ళగక్కింది.

# ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థిని

**పరామర్శించిన పిడిఎస్‌యు బృందం**



ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 9, ప్రభాత వార్త:

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుట్ పాయిజన్ సంఘటనలు రోజురోజుకి పెరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ,గురుకులాల్లో వసతి గృహాల్లో ,హాస్టల్లో విద్యార్థులకు అన్నంలో పురుగులు రావడం.ఆహార కల్తీ జరగటం,ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గత కొంత కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో చోట్ల ఫుడ్ పాయిజన్ జరిగిన సంఘటన చూస్తూ ఉన్నాం. తాజాగా ఖమ్మం జిల్లాలో వైరా లో ఉన్న ఎస్సీ గురుకులంలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న జి. రమ్య అనే విద్యార్థిని ఫుడ్ పాయిజన్ కు గురి కావడంతో ఆ విద్యార్థుని పిడి ఎస్ యు ప్రతినిధి బృందం ఆదివారం ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్న విద్యార్థిని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్ యూనిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ మాట్లాడుతూ.... ఆర్థిక స్తోమత లేని పేదలు ఎందరో తమకన్నా బిడ్డలను భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యనే ఆధారమని భావించి సంక్షేమ హాస్టల్లో, గురుకులాల పాఠశాలలో చేర్పిస్తుంటే ప్రభుత్వం అయితే, పేద విద్యార్థులకు మంచి విద్య అందించడానికి అండగా ఉంటూ ఉచిత వైద్యం వసతి భోజనం అందిస్తూ పేద విద్యార్థుల విద్య వికాసానికి తోడ్పాటును, బాల బాలికలకు కార్పొరేట్ సాయి విద్యను అందిస్తున్నామని చెప్తున్నారు తప్ప క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ లాంటి గురుకులాలకు వసతి గృహాలకు ప్రభుత్వ పాఠశాలలో జిల్లా అధికారులు పర్యవేక్షణ లేదని! మాటలు చెప్తున్నా ప్రభుత్వం ఆచరణలో మాత్రం ప్రాణాలు పోయిన పట్టించుకోరా అని ప్రభుత్వంపై వారు ఆవేదం వ్యక్తం చేశారు...ఖమ్మం జిల్లాలో వైరా ఎస్ సి గురుకులంలో జరిగిన విద్యార్థిని సంఘటనపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని. ఆ విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని. ఇప్పటివరకు స్పందించని ప్రిన్సిపల్ , ఆర్ సి ఓ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# ఈ నెల 13న మారాయిగూడెం సమ్మక్కసారలమ్మ జాతర

**-ధ్వజస్థంభ ఆవిష్కరణకు హాజరు కావాలని రేగాకు ఆహ్వానం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మినీ మేడారంగా పేరొందిన దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామంలో వెలసిన శ్రీసమ్మక్క సారలమ్మల జాతర ఈ నెల 13వ తేదీ నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మర పరిచారు. దేవస్థానం ఆవరణంలో నూతన ధ్వజస్థంభాన్ని ఆవిష్కరిస్తున్న తరుణంలో జాతరకు, ధ్వజస్థంభ ఆవిష్కరణకు రావాలని బీఆర్‌ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు అపక వీర్రాజు, మడకం ప్రసాద్‌లతో పాటు బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో.కన్వీనర్ ఎం.డీ.జానీపాషాలు ఉన్నారు.

# ఆ జ్ఞాపకాలన్ని మధురాతి మధురం

**-దుమ్ముగూడెంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు**

**-1989,1993,2002 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. దుమ్ముగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో 1989, 1993, 2002 సంవత్సరాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం దుమ్ముగూడెంలో వివిధ కార్యక్రమాలలో కలుసుకుని ఆనందంగా గడిపారు. గత జ్ఞాపకాలను, బాల్యస్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఒకరికొకరు ఆనందంగా పలకరించుకుంటూ ఉల్లాసంగా, గడిపారు. తమకు పాఠాలు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకుని వారి సమక్షంలో ఆనాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

# గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



తేదీ 10 ఫిబ్రవరి 25 సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## వైభవంగా మహా కుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం..

### పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్
### చూసి తరించిన భక్త జనం.. శివ నామ స్మరణతో మార్మోగిన దేవాలయ ప్రాగణం..





ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం ఈరోజు ఘనంగా జరుగుతున్నది. 42 సంవత్సరముల తర్వాత మహా కుంభాభిషేక మహాక్రతువుకు వేదికయింది. గంగా యమునా సరస్వతి సంఘమైన ప్రయాగరాజ్ లో మహాకుంభమేళ జరుగుతున్న తరుణంలోనే కాళేశ్వరలో త్రివేణి సంగమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆదివారం ఉదయం 10:42 సుముహూర్తాన మహా కుంభాభిషేక ఘట్టానికి రుత్వికులు శ్రీకారం చుట్టారు. 7 నుండి 9వ తేది వరకు మూడు రోజుల పాటు జరిగిన క్రతువులో 3వ రోజు కుంభాభిషేక మహోత్సవ ఘట్టంలో భాగంగా విశేష పూజలు చేశారు. శత చండీ పారాయణం, సహస్రఘట్టాభిషేకం తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి సహస్ర ఘట్టాలతో విశేష అభిషేకాన్ని ఘనంగా జరిపారు. ఉదయం 10గంటల 42నిమిషాలకు వేద పండితులు మంత్రోచ్ఛారణ మధ్య శృంగేరి పీఠానికి సంబంధించిన తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతిచే కుంభాభిషేక మహోత్సవం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీదర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కాళేశ్వరముక్తేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో విశేష పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగు ఏర్పాట్లను చేపట్టారు.



## ప్రభుత్వ భూముల్లో ఆగని అక్రమ కట్టడాలు

### అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్న అధికారులు
### వరంగల్ రోడ్డులో అందంగా వెలుస్తున్న అక్రమ కట్టడాలు

**నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

దశాబ్ధ కాలం నుంచి నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో అక్రమ కట్టడాలు దర్జాగా కొనసాగుతూనే ఉన్నాయి. ఏ అధికారి వచ్చినా అడ్డగోలు అనుముతులు ఇస్తుండటంతో ప్రభుత్వ భూముల్లో అందమైన బవంతులు వెలుస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా వరంగల్ రోడ్డులో సర్వే నెంబర్ 702జిల్లా స్థాయి అధికారులు సర్వేలు చేసి ఇది ప్రభుత్వ భూమి అని హద్దులు నాటినప్పటికి సమాజంలో పలుకబడి ఉన్న పలువురు వ్యక్తులు యదేచ్ఛగా ఇండ్లుకట్టుకొని విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారు. సర్వే నెంబర్ 702లో ఉన్న భూములు ప్రభుత్వానికి చెందినవి అయినందున 700 సర్వే నెంబర్ పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు చేయించుకున్నారు. ముఖ్యంగా పట్టణంలో వరంగల్ రోడ్డు వైపు భూములకు డిమాండ్ పలుకుతుండటంతో ఈ ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఆక్రమణలను ఆపడం కోసం 2011లో అప్పటి కలెక్టర్ డిప్యూటి కలెక్టర్‌లు ప్రత్యేక సర్వే బృందాలను నియమించి పట్టణ చుట్టు పక్కన ఉన్న పలు ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు పాతారు. అయినప్పటికి వరంగల్ రోడ్డులో అక్రమణ దారులు హద్దు రాళ్లను తొలగించి దొంగ సర్వే నెంబర్లు, ఇంటి నెంబర్ల పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని డాక్యుమెంట్లను సృష్టించుకొని యదేచ్ఛగా ఇండ్లు నిర్మిస్తూనే ఉన్నారు. ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు ఏమాత్రం





పట్టించుకోక పోవడం వల్ల ఆక్రమణ పర్వాలతో పాటు అక్రమ కట్టడాలు ఎంచక్క కొనసాగుతూనే ఉన్నాయి. దీనికంతటికి ప్రధాన కారణం అధికారులు, పాలకులు లంచాలకు ఎగబడి అక్రమ సంపాదనే ధ్యేయంగా ఎంచుకొని అడ్డగోలు అనుమతులు ఇస్తున్నారనే వాదనలు ఉన్నాయి. పదేండ్ల కాలంలో వరంగల్ రోడ్డు 702లో వందల సంఖ్యలో భవంతులు వెలిశాయి. ఇటీవల ఓ వ్యక్తి ఆక్రమణ అనుమానాలు రాకుండా ప్రధాన రహదారి పక్కనే రేకుల షెడ్డు వేసి ఇంజనీరింగ్ వర్క్‌షాపు నిర్మాణం చేసి ఎంచక్క తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇదే అదునుగా భావించి ఆ వర్క్‌షాపు వెనుక భాగంలో తప్పుడు పత్రాలతో అనుమతులు తీసుకొని ఏకంగా జీ+2 భవనాన్ని నిర్మిస్తున్నాడు. ఇట్టి విషయమై అతనిని అనుమతులు ఉన్నాయా అని అడుగగా ఏడాదిన్నర క్రితమే భవన నిర్మాణానికి అన్ని రకాల అనుమతులు తీసుకున్నానని తెలిపారు. ఇట్టి విషయమై మున్సిపాలిటి టౌన్ ప్లానింగ్ అధికారులను వివరణ కోరగా అట్టి భవన నిర్మాణం ఏ సర్వే నెంబర్ పరిధిలోకి వస్తుందో పరిశీలించకుండానే ఏడాదిన్నర క్రితమే అనుమతులు ఇచ్చారంటూ తెలిపారు. దీనిని అడ్డుగా పెట్టుకున్న ఆ వ్యక్తి ఆగమేగాల మీద భవన నిర్మాణం పూర్తి చేస్తున్నాడు. గతంలో ఇదే సర్వే నెంబర్‌లో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద భవంతి నిర్మాణం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. ఇలా వరంగల్ రోడ్డు ఏరియాలోనే అక్రమ కట్టడాలు దర్జాగా కొనసాగుతుంటే అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు, పట్టణ టౌన్‌ప్లానింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి పట్టణంలోని ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో వెలుస్తున్న అక్రమ కట్టడాలను గుర్తిస్తే కోట్లాది విలువ చేసే భూములను పరిరక్షిస్తే పట్టణానికి ఎంతో ఆదాయం కలుగుతుందని పలువురు రాజకీయ నాయకులు, మేదావులు కోరుతున్నారు.

## కుంభాభిషేక కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ హర్షం..


**కాళేశ్వరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

శ్రీ కాళేశ్వరముక్తేశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించిన మహా కుంభాభిషేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ మహోత్సవాల్లో భాగస్వాములైన అన్ని శాఖల జిల్లా అధికారులను, సిబ్బందిని, ఎంతో విశిష్టత ప్రాధాన్యత ఉన్న మహోత్సవానికి విస్తృత ప్రచారం కల్పించిన పాత్రికేయులకు, జిల్లా యంత్రాంగం సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించిన భక్తులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ మహా కుంభాభిషేక వేడుకలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించబడినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమ విజయానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల భద్రత, సౌకర్యాలను పర్యవేక్షిస్తూ సజావుగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేశారు.



## గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలి.

### గెలిపించి అభివృద్ధిని చూడాలి:మంత్రి సీతక్క



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**

గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని, గెలిపించి అభివృద్ధిని చూడాలని మంత్రి సీతక్క ఆదివారం అన్నారు. పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి అని అన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంతరెడ్డి పేదల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని, సన్న ధాన్యం పండించిన రైతన్నల ఖాతాల్లో 500 రూపాయల బోనస్ అందించింది అని, జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా సంవత్సరానికి 12000/ రూపాయల చొప్పున అందిస్తుంది అని అన్నారు. అలాగే నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజకవర్గంలో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత, గిరిజన వాడల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు కల్వర్టులు మంజూరు చెయ్యడం జరిగిందని, అదే విధంగా ములుగు నూతన బస్టాండ్, ఏటూరునాగారంలో బస్ డిపోకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, అలాగే 80 కోట్ల రూపాయలతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని, అలాగే పంచాయితీరాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి. ప్రతి గ్రామంలో ఉండే చిన్న చిన్న సమస్యలను కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి అని, ఎక్కడా కూడా పార్టీ గురించి వ్యతిరేకంగా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం అని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలు అక్కసుతో కావాలని కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మల్లాది రాంరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, గోవిందరావుపేట మండల సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ గార్లతో పాటుగా పాటు కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు.

### రూ 8750 నగదు స్వాధీనం.

చిట్యాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మండలంలోని నవాబుపేట గ్రామ శివారులో పేకాట స్థావరాలపై పోలీసులు ఆదివారం దాడులు జరిపారు. ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చిట్యాలకు చెందిన చిలుముల రాజేష్, ఉయ్యాల రమేష్ ,నవాబుపేట గ్రామానికి చెందిన ఇసంపల్లి కుమార్, చెక్క సాంబయ్య, వల్లబోజు నరేష్, మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన ఇసంపల్లి రాజేశ్వరరావు లు పేకాట ఆడుతుండగా సమాచారం మేర కు దాడులు జరి పీ వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు వారి వద్ద నుండి రూ 8750 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.